అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వాం తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని చర్మములకు 60 సంవత్సరములుగా పరిఢవిల్లినది!

319166

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 229 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 21-11-1955 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా.

హైదరాబాదు నాయకులకు స్వాగత మివ్వడానికి ఉత్సాహం

భారతదేశానికి రష్యా అణుపిజ్ఞాన సహాయం

ఢిల్లీ పౌరసన్మాన సభలో సోవియట్ ప్రధాని ప్రకటన

జాతీయ స్వాతంత్ర్య సాధనకు అనువుగా అభివృద్ధి ప్రణాళిక సాగుతున్నదని ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 19 పరిశ్రమల అభివృద్ధికి అణుశక్తిని వినియోగించడంలో భారత దేశానికి సహాయం చెయ్యడానికి రష్యా సంసిద్ధంగా ఉన్నదని సోవియట్ ప్రధాని మార్షల్ నికోలై బుల్గానిన్ ప్రకటించారు.

భారతీయులు జాతీయార్థిక పురోభివృద్ధికీ, ముఖ్యంగా పరిశ్రమల అభివృద్ధికీ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, స్వీయానుభవంబట్టి ఇదే సిసలైన జాతీయ స్వాతంత్ర్య సాధనకు మార్గమని మార్షల్ బుల్గానిన్ అన్నారు.

ఆరులక్షలమందికి పైగా ఢిల్లీ పౌరులు రామలీలా మైదానంలో చేసిన సన్మానానికి సమాధానంగా మార్షల్ బుల్గానిన్ పైవిధంగా ప్రకటించారు. సన్మాన సభికు శ్రీ జవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతవహించారు.

నేటి సన్మానం చరిత్రలో అత్యంత ప్రధానఘట్టమనదనీ, దీని ఫలితాలు భారత దేశానికేగాక ప్రపంచాని కంతటికీ ప్రాధాన్యం వహించగలవనీ ప్రధాని నెహ్రూ అన్నారు.

ఇంత బ్రహ్మాండమైన సన్మాన సభ రాజధానీ నగరంలో ఇది వరకెన్నడూ జరగలేదు. కనుచూపు మేర బారులు కట్టి కిట కిటలాడి పోతున్న బహుజన సమూహం తప్ప మరొకటి కానరాలేదు.

స్వాగతం

భారత రష్యాల మైత్రి అభివృద్ధి చెందాలని, రష్యన్ నాయకులకు స్వాగతమనీ ప్రజలుచేసిన జయఘోషతో ఆకాశం పలుమార్లు ప్రతిధ్వనించింది. మైదానమంతటా రష్యా అరుణ పతాకలు భారతీయ త్రివర్ణ పతాకలు నిండిపోయాయి ఇన్ని లక్షల మంది జనం వచ్చినా ఇంతరద్దీలో వారి నియంత్రణ అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది.

పతంగముచే అభివాదం

శాద్దస్తూపం రూపంలో అలంకరించిన వేదిక పైకి శ్రీ బుల్గానిన్, శ్రీ కృష్చేవ్ శ్రీ నెహ్రూలు రాగానే 500 గజాల దూరంనుంచి ఎగురవేసిన ఎరని గాలిపటం ఒకటి వేదికవద్దకువచ్చి నాయకులకు అభివాదం చేసింది. గాలిపటం దారానికి చిన్న చిన్న రష్యన్ భారత పతాకలను గుదిగుచ్చారు.

శ్రీ నెహ్రూ తో

నాయకులు వేదిక నెక్కగానే ప్రజలు జయఘోషచేశారు. శ్రీ బుల్గానిన్ శ్రీ కృష్చేవ్ వేదిక ముందుకువచ్చి ప్రజలకు ప్రత్యభివాదం చేశారు. ఇద్దరూ శ్రీ నెహ్రూకు ఇరుప్రక్కలా నిలబడి, ఆయనతో చేతులు కలిపి పైకెత్తిడంచూసి ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ప్రత్యేకంగా ఈ సందర్భంకోసం రచించబడిన ఒక హిందీ గేయాన్ని బాలికలు పాడారు.

బహూకరణలు

రష్యన్లు అతిథులకు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఢిల్లీ నగరపాలకసంఘ అధ్యక్షులు ఆహ్వానించారు. చామంతి, మల్లెపూలదండలతో ఢిల్లీ నగర అధ్యక్షులు శ్రీ బుల్గానిన్, శ్రీ కృష్చేవ్‌లను అలంకరించారు ఎద్దులు లాగుతున్న రథంద్వారా ప్రతిమ నొకదానిని శ్రీ బుల్గానిన్‌కీ, దంతపు యావనికను శ్రీ కృష్చేవ్‌కూ బహూకరించారు. ఇద్దరికీ బంగారు నగిషీల పలంకరించిన సన్మానపత్రాలను సమర్పించారు ఢిల్లీ నగర అధ్యక్షుడు శ్రీ అగర్వాల్ సన్మానపత్రంచదివారు.

చర్చల ప్రాధాన్యం

సన్మాన లాంఛనాల అనంతరం ప్రధాని శ్రీ నెహ్రూ తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"అయిదురూపాలక్రితం నేను సోవియట్ యూనియన్ దర్శించాను. ఇవాళ ఇక్కడ మన రాజధానినగరంలో సోవియట్ నాయకశ్రేష్ఠులిద్దరికి మనం స్వాగతమిస్తున్నాము. మా స్నేహనగరంలో సోవియట్ నాయకులతో అనేక విషయాలను గురించి చర్చించాము. ఇప్పుడుకూడా ఉభయులకూ సంబంధించిన వ్యవహారాలను గురించి చర్చలు జరుగుతాయి. మాయీచర్చలూ, సత్కారాలూ మన రెండుదేశాలకు సంబంధించినవిమాత్రమేకావు. వీనికంటా అధికమైన పరమార్థం ఉన్నది.

ఆదరాభిమానాలు

"నేను సోవియట్ యూనియన్ వెళ్ళినప్పుడు అనేకమంది ప్రజలను చూశాను. వారంతా నాపట్ల అత్యధికమైన ఆదరాభిమానాలు ప్రకటించారు. శ్రీ బుల్గానిన్, శ్రీ కృష్చేవ్ ఇక్కడికి వచ్చి ఒక్కరోజేఅయింది. కాని ఇప్పటికే మనప్రజలకు వారిపట్లగల ఆదరాభిమానాలను వారు గ్రహించిఉంటారు. ఇంకా వారు అనేకలక్షలమంది భారతీయులను చూస్తారు. ఇంతమంది ముఖాలలోనూ రష్యన్ నాయకులపట్ల, రష్యన్ ప్రజలపట్ల ఆదరాభిమానాలనే వారు చూడగలరు."

"ఎంతో ఉన్నతులైన నాయకులైనా ఇది కొద్దిమంది వ్యక్తులమధ్య బంధు సమాగమంవంటిదికాదు; ఇది రెండు ఉత్కృష్టజాతుల సన్నిహిత మైత్రి సాధన. దీనికి చరిత్రాత్మకమైన ప్రాధాన్యంఉంది."

ఉన్నతబంధమేగాని అడ్డంకుకాదు

"నిన్న ఉదయం మన అతిథులు భారతదేశయాత్రకు తాష్కెంట్‌లో బయలుదేరారు. మహోన్నత పర్వతాల మీదుగా విమానాలలోవచ్చి మధ్యాహ్నానికి ఇక్కడికిచేరారు. ఉత్తరాన, వాయువ్యదిక్కునా పెట్టని కోటలై ఇంతవరకూ నిలిచి ఉత్తరానకల దేశాలను భారతదేశానికి దూరంగా ఉంచిన పర్వతశ్రేణులు ఈనాడు మూర్ఖనిరోధకం కావడంలేదు; పరికడా దేశాలమధ్య అని సంధానకర్తలౌతున్నాయి. దీనినిబట్టే ఆధునిక

5 వ పేజీ 1 వ కాలం చూడుడు

అక్టోబరు నెల ఆంధ్ర చరిత్రలో ప్రముఖమగునని ఆశ

రెండుప్రాంతాల విలీనంసమస్యల పరిష్కారానికి త్వరలో ఏర్పాట్లు

కర్నూలు, నవంబరు 20: విశాలాంధ్ర నిర్మాణం విషయమై, వివరాలన్నీ చర్చించేందుకు 23 వ తేదీన, యిక్కడికి వస్తున్న తెలంగాణా నాయకులకు, గొప్ప స్వాగత మివ్వడానికి కర్నూలు ప్రజలు సన్నద్ధమౌతున్నారు.

ఆంధ్ర మంత్రివర్గం గూడా ఆ రోజునే, తెలంగాణా నాయకులు వచ్చేముందుగా సమావేశమై, విశాలాంధ్ర నిర్మాణానికి తీసుకోవలసిన చర్యలు చర్చిస్తారు.

23-న శ్రీరామకృష్ణరావు రాక

హైదరాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు, 23 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలప్రాంతాన కర్నూలు వస్తానని తెలియజేశారు. ఆయన ప్రభుత్వ అతిథిగృహంలో. రెవిన్యూ మంత్రి రంగారెడ్డిగారు తను కర్నూలు వచ్చినప్పుడు లచ్చన్నగారి ఇంటికి బసచేస్తానని కొన్నాళ్ళక్రితం తెలియజేశారు. హైద్రాబాదు వ్యవసాయ మంత్రి చెన్నారెడ్డిగారు ప్రదేశకాంగ్రెసుఅధ్యక్షుడు నరసింగరావుగారు 23 వ తేదీనే వస్తారని తెలుస్తున్నది. ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజు 22 న వస్తారు.

ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు ఇవాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఆంధ్ర, తెలంగాణా నాయకుల సంప్రతింపులు ఫలప్రదమౌతాయనేనాశ వెల్లడించారు.

"అధిష్ఠానవర్గం సరియైన సలహా యిచ్చింది. ఆంధ్రుల చరిత్రలో వచ్చే అక్టోబరునెల చాలా ప్రముఖమైన నెల కాగలదు. ఈ నెలాఖరుకు ఆంధ్ర హైద్రాబాదు శాసనసభలు రెండూ, ఫజులాలీసంఘ నివేదికపై చర్చలు పూర్తిచేస్తాయి. మార్చినాటికి, ఆంధ్ర తెలంగాణాల విలీనానికి ఏదో ఒక బోర్డును ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. వచ్చే అక్టోబరునాటికిఆంధ్రులకు గర్వకారణంగా విశాలాంధ్ర అవతరిస్తుంది" అని సంజీవరెడ్డిగారన్నారు.

హైదరాబాదు రాజధాని కాని విశాలాంధ్ర పద్దు

శ్రీరామకృష్ణరావు ప్రకటన

మైసూరు, నవంబరు 19: విశాలాంధ్రకు హైదరాబాద్ రాజధాని కాకపోతే, తమకు విశాలాంధ్ర అక్కరలేదని హైదరాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నేడిక్కడ ప్రకటించారు.

రెండు కన్నడరాష్ట్రాలు పనికిరావని కన్నడులకు హితవుచెప్పుతూ, రెండు కేరళ, రెండు తెలుగు రాష్ట్రాలు అటువంటి అవాంఛనీయ ప్రతిపాదనలే నని అన్నారు.

త్వరలో అగ్రనాయక ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 19: రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగేటప్పుడే తెలంగాణా ఆంధ్రతో కలిసిపోవటం వాంఛనీయమని కాంగ్రెసు అధిష్ఠానవర్గం తెలంగాణా కాంగ్రెసు నాయకులకు ఖాయంగా చెప్పినట్లు నమ్మకంగా తెలియవచ్చింది. కిందటివారం అధిష్ఠానవర్గం, ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెసు నాయకులతో సంప్రదింపులు జరిపి, ఉభయుల వాదాలను విన్నది.

ఇక్కడ కాంగ్రెసు అభిజ్ఞవర్గాలంతా విశాలాంధ్రనిర్మాణం ఖాయమేనని భావిస్తున్నారు. ఈ విషయమై కాంగ్రెసు కార్యవర్గ ఉపసంఘం నిర్ణయం త్వరలోనే వెలువడుతుందని అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నారు.

5 ఏళ్లు ఆగకుండానే విశాలాంధ్ర ఏర్పడటం మంచిదని కార్యవర్గం అభిప్రాయపడి కూడా, తుది నిర్ణయాన్ని ఉపసంఘానికి వదిలివేసింది. ఉపసంఘం కిందటివారం చర్చలో ఆంధ్ర, తెలంగాణా నాయకులకు కార్యవర్గ తీర్మానాన్ని వివరించి, వారిఅభిప్రాయాలను తెలుసుకున్నది.

తెలంగాణాప్రాంతాలను ఆర్థికంగా అభివృద్ధిచేయటానికి ఆంధ్ర నాయకులు ఇచ్చిన హామీలవల్ల తెలంగాణా వాదులు మెత్తబడవచ్చునని, కార్యవర్గ ఉపసంఘం కూడా తెలంగాణా వాదులకు ఇటువంటి హామీ నే ఇచ్చిందనీ ఇక్కడి తెలుస్తున్నది.

తెలంగాణాన్యాయవాదుల సభ కోరిక

హైదరాబాదు, నవంబరు 19:— తెలంగాణా జిల్లాల న్యాయవాదుల సభ ఒకటి నే డిక్కడ సమావేశమై రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సూచించినట్లు, తెలంగాణా ప్రజలు కోరుతున్నట్లూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని నెలకొల్పాలని భారత ప్రభుత్వాన్నీ, పార్లమెంటును, రాష్ట్ర శాసన సభను కోరుతూ తీర్మానించింది.

ఈ సమావేశానికి 300 మంది ప్రతినిధులు విచ్చేశారు. హైదరాబాదు కొన్నిలు అధ్యక్షుడు శ్రీ గోవిందదాసు మెహతా అధ్యక్షత వహించారు.

హామర్ షెల్డ్ రాక

న్యూయార్కు, నవంబరు 19: సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్ వచ్చే ఫిబ్రవరి నెలలో భారతదేశం రాబోతున్నట్లు నేడు అధికారికంగా ప్రకటించారు.

ఫిబ్రవరి 2 వ తేదీనాడు బెంగుళూరులో జరగనున్న సమితి ఆసియా దూరప్రాచ్య ఆర్థికసంఘం సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఈయన వస్తున్నారు. ఈ సందర్భంలో ఈయన న్యూఢిల్లీకి గూడా పోతారు.

మానవుడెంతటి సృష్టికర్త!

తాజ్ చూసిన శ్రీ కృష్చేవ్ భావం

ఆగ్రా, నవంబరు 20: తాజ్ మహాల్ వంటి అద్భుత కళాస్వరూపాన్ని సృష్టించిన గౌరవం కష్టించి కాశలం చూపిన సామాన్య మానవులదే కాని పరిపాలకునిది కాదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కృష్చేవ్ తాజ్ మహాల్‌ను చూసి నప్పుడన్నాడు.

తాజ్ మహాల్ మొదలైన ప్రసిద్ధ మందిరాలను చూడడానికి సోవియట్ ప్రతినిధులు ఇవాళ ఇక్కడికి విమానంలో వచ్చారు. వారికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. యం. మున్షీ, శ్రీమతి లీలావతి మున్షీ తాజ్ మహాల్, ఆగ్రా కోటలను చూపారు.

ఆగ్రా కోటలో దివాన్-ఇ-ఆమ్ వద్ద పౌరసన్మానం పొందినప్పుడు శ్రీ కృష్చేవ్ తాజ్ మహాల్‌ను చూస్తూ ఉంటే రెండు భావాలు కలుగుతున్నాయన్నారు.

"మానవు డెంతటి అద్భుత సృష్టికర్త! మానవుని కౌశలం ఎంతో అద్భుతమైనది" అని తలంపువస్తుంది.

"భారతీయుల కళావైభవానికీ, సంస్కృతి విభవానికీ తాజ్ మహాల్ తార్కాణం. ఇది ప్రతిభారతీయునికీ గర్వకారణం" అని శ్రీ కృష్చేవ్ అన్నారు.

గొప్ప శక్తికానీ దుర్వినియోగమయింది

శ్రీ కృష్చేవ్‌కి కలిగిన రెండో భావం ఏమిటంటే మనుష్యశక్తిని పూర్తవుపరంపరతో పరిపాలకులు ఏవిధంగా దుర్వినియోగపరిచారో అని. ప్రజలు ఆకలితో అలమటిస్తూ వుంటే పరిపాలకులు స్మారక మందిరాలను నిర్మింపచేయడానికి తమ సంపదలను ధారపోశారు. అద్భుత కళాసంపద సృష్టిలో పాటే ప్రజలు కష్టాలపాలైనారు. పరిపాలకులతిమ క్రీ ప్రతిష్ఠలను శాశ్వతంగా స్థాపించుకోడానికి ఇటువంటి స్మారక మందిరాలను నిర్మింపచేశారు. కాని

5 వ పేజీ 4 వ కాలం చూడుడు



భాక్రానాంగల్ ముఖ్యనిర్మాణానికి నవంబరు 17 నాడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. డాము ఎత్తు 680 అడుగులు. నిర్మాణం మూడున్నర సంవత్సరాలు పట్టుతుంది. ఇది ప్రపంచంలోని ఎత్తైన డాములో రెండవది. భాక్రానంగల్ నిర్మాణాలలో ఒకభాగం. పంజాబు, పెప్సు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ భూములకు ఉపకరిస్తుంది. ప్రధానమంత్రి దీని నిర్మాణానికి ప్రారంభసూచకంగా, ఒక పెద్దబొక్కెనలో 'సిమెంటు-ఇసుక'ను పునాదులలోకి వదిలారు.

భీమవరంవద్ద నరబలి?

ఉప్పులూరిగ్రామస్థుని అరెస్టు

భీమవరం, నవంబరు 19: ఈ సమీపంలోని, ఉప్పులూరు గ్రామంలో, ఎర్ర రామావతారం అను వ్యక్తి (వయస్సు 30 ఏళ్లు) కాళికాదేవికి తన తిమ్మణ్ణబలి యిచ్చాడనే అనుమానంపై ఆకిపీడు పోలీసులు అరెస్టుచేశారు.

రామావతారం కాళికాదేవి ఉపాసకుడని, నిన్న తెల్లవారుఝామున 4 ఏళ్ళ తమ్ముడు నిద్రపోతుండగా, గునపముతో తల పగులగొట్టి, తలలోని మెదడును, పొట్ట చీల్చి ప్రేగులను, తన గదిలో కాళికాదేవి ఫొటోకు నివేదన చేశాడని ఆరోపణ.

పరిగ్గా ఆ సమయంలో, తండ్రి చూచి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలుస్తున్నది.

అతనిని పోలీసులు పట్టుకొని ఆడిషనల్ సబ్ మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరచగా, నిర్బంధంలో ఉండాలని ఉత్తర్వుచేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

హైద్రాబాదులో సల్లజండాల ప్రదర్శన

కాంగ్రెసు కార్యదర్శి నిరసన

హైద్రాబాదు, నవంబరు 19: ఫజులాలీ సంఘనివేదికపై, కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయాలను, సవ్యమైన దృష్టితో అర్థం చేసుకొని క్రమశిక్షణ అతిక్రమించకుండా వ్యవహరించాలని, హైద్రాబాదు ప్రదేశ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి తులసీరాంకుంబ్లి కాంగ్రెసువారికి విజ్ఞప్తిచేశారు.

"ఏవైనా చిక్కులుంటే వాటికి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి నివేదించాలి. ఏమైనాసరే శాంతి కాపాడడం మీ విధ్యుక్తధర్మం." అని అన్నారు.

హైద్రాబాద్ నగరంలో, కొద్దిరోజులు జరుగుతున్న, సల్లజెండాల ప్రదర్శనాలు, అల్లర్లు మొదలైనవాటిని ప్రస్తావించి, "యీ రకంగా శాంతి భగ్నం ఔతున్నది. తమ భావాలను శాంతియుతంగా ప్రజాస్వామ్య విధిలోనే వ్యక్తం చేయడానికి బదులు, గందరగోళం కల్పిస్తున్నారు. ఇలాంటి చర్యలలో పాల్గొనవద్దని, ముఖ్యంగా విద్యార్థులకు నామనవి" అని ఆయన విజ్ఞప్తిచేశారు.

పరిశ్రమల రంగంలో ప్రశాంతత అవసరం

ప్రణాళిక విజయంకోసం శ్రీవాసవ్ దా సూచన

విజయవాడలో రైల్వేపనివారి మహాసభ

విజయవాడ, నవంబరు 20: "రెండో పంచవర్ష ప్రణాళికను బాగా అమలువరచడానికి దేశంలో పారిశ్రామిక శాంతి ఏర్పడివుండాలి. అందుకోసం 5 ఏళ్లు ఎలాటి తగాదాలు రాకుండావుండే పద్ధతిని ఒక ఒడంబడిక కుదుర్చుకోవడమూ, ప్రస్తుతంవున్న అన్ని తగాదాలను మూకఉమ్మడిని పరిష్కారం చేసివేసుకోవడమూ అవసరమని నేను భావిస్తున్నాను."అని నేడు ఇక్కడ జరుగుతున్న అఖిలభారత రైల్వే కార్మికుల ఫెడరేషన్ ప్రథమ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ, సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసవ్ దా అన్నారు.

"యజమానులకు కార్మికులకు మధ్య అన్ని తగాదాలు సమసిపోయి పరిస్థితి అంతా శాంతంగా వున్నప్పుడే రెండో ప్రణాళిక సరిగా అమలుజరుగుతుంది. దానిని అమలులో పెట్టకముందే ఇంకా తేలవలసివున్న అన్ని తగాదాలను తేల్చి వేసుకోవడం అవసరం. ఇట్లు తేల్చుకొన్న అనంతరం, ఆ ఏర్పాట్లను అంతా గడిచిపోకుండా అనుసరించడం అంతకన్నా అవసరం" అనిగూడా ఆయన విశదంచేశారు.

400 మంది ప్రతినిధులు

సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ ప్రారంభమైంది. ఉదయమే శ్రీ వాసవ్దా ఇక్కడకు వచ్చారు. దేశంలోని వివిధరైల్వే ప్రాంతాల నుంచీ 400 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు. అ॥ భా॥ జాతీయ రైల్వేయూనియన్ కాంగ్రెసు వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ మనోహర్ మెహతా ప్రత్యేక ఆహ్వానంమీద ఈ సభకు హాజరవుతున్నారు.

శుభకాంక్షలు

సభను కేంద్ర రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభించవలసివుంది. కాని, అనాంతర కారణాల వల్ల ఆయనరాలేక, సభ జయప్రదం కావాలని కోరుతూ సందేశాన్ని పంపించారు. అట్లాగే ఈ సభలో ప్రత్యేకంగా మాట్లాడడానికి ఆహ్వానితులైన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖందూభాయ్ దేశాయ్‌గూడా రాలేదు. ఆయన గూడా ఒక సందేశాన్ని పంపించారు. సందేశాలు పంపిన పెద్దలలో ఆంధ్రగవర్నరు శ్రీ త్రివేది, మధ్యప్రదేశ్ గవర్నరు డా॥ పట్టాభి సీతారామయ్య, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్, వున్నారు.

ఉపరాష్ట్రపతి తమ సందేశంలో రైల్వేపనివారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలో ఈసభ, వారిని ఉద్దీపింప చేయగలదని ఆశించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ పి. సుబ్బరామయ్య సభకువచ్చిన ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, ఐకమత్యము, బలము, మొదలైన సూత్రాలు కార్మికుల వ్యవస్థకు ఎంత ముఖ్యమో వివరించారు. కార్మికుల జీవనప్రమాణాలను పెంచవలసివుంది సమాజాన్ని ఉద్ధరించవలసి వుంది ఉత్పత్తిని పెంచవలసివుంది. ఇవి అన్నీ కార్మికుల లక్ష్యాలుగా వున్నాయి. ఇందుకు తగిన వ్యవస్థను నిర్మించుకొనడానికి ఇప్పుడు మీరంతా ఆలోచనలు చేయవలసి వున్నది అని విజ్ఞప్తిచేశారు.

విదేశాలు వుద్ధరించవు

"దేశంలో అన్ని రంగాలలోను కార్మికుల స్థితిగతులు ఘోరంగానే వున్నాయి. అన్నిరంగాలలో కార్మికుల స్థాయిని ఉన్నతికి తీసుకురావలసిన బాధ్యత అందరిమీదావుంది. అందుకోసం అనుసరించవలసివున్న పద్ధతులను ఆలోచించవలసివున్నది ఈ సందర్భంలో కార్మికులకు గూడా ఒక్క హితవాక్యం చెప్పదలచుకున్నాను.

మనకు విశేషాలపట్ల అనురక్తి అనవసరం. విదేశాలను నమ్ముకున్న వారివల్ల ఇక్కడ పరిస్థితి అస్వస్థం కావడమేగాక, సర్వము పంచబంగాళీంగా తయారైపోతున్నది." అన్నారు.

శ్రీ సుబ్బరామయ్య తమ స్వాగత ప్రసంగంలో భారతి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కార్మిక మంత్రి శ్రీ ఖందూభాయ్ దేశాయ్‌గారికు శుభాకాంక్షలు అర్పించారు కార్మికులు ఈ మహా

5 వ పేజీ 6 వ కాలం చూడుడు

96"×54"
కాశ్మీర్ శాలువ
ధర రు. 2-8-0.
వెంటనే వ్రాయండి.
GENERAL SUPPLY CO.,
(A P M) P. B. 1860, Delhi

స్థాపితము : 1920 పం॥రం.
పశువైద్య వర్మ వ్యాధులకు,
తేలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు.
శ్రద్ధగల, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజిస్టర్డు)
గోపాలపురం. జూన్సు గోదావరి జిల్లా
(తూర్పు) కృష్ణా జి.

ఆంధ్ర పబ్లిక్ వర్క్సు శాఖ

పని పేరు :-గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో అనెక్సీ కోలు కట్టుట.

పై పనిచేయుటకు పనికి పిలువబడిన కాంట్రాక్టర్లు (యస్. యస్. ఫారములో) విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే జారీ అయిన టెండరు ఫారములో 5-12-55 తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసికొనబడును. వివరములతో కూడిన టెండరు షెడ్యూల్సు కొరకు (10-2-6) పనిదినాలలో, రెండు అణాల, అను పైసలతో 28-11-55-వ, తేదీ లోపల వారికి పంపబడును. 29-11-55 తేదీ మండి, అక్షరాల పని వేయగల మనుషులతో టెండరు షెడ్యూల్సు అందజేయబడును.

ప్రస్తుత ధరావతు రూ. 3,600/-
అనామత్తు ధరావతు రూ. 3,600/-

జి. వి. నరసింహారావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడ సర్కిలు.

టెండర్లు

కొత్తపేట మండలం (ఓంగోలు తాలూకా)లోని బాపనపల్లి పనికి పిలువబడిన టెండర్లు తూ 29-11-55 తేదీ సాయంత్రం 5 గంటలవరకు మంచాలి లక్ష్మణస్వామి గారిచే తీసివేయబడును.

పని వివరము :

1. కంచాలాయి మేరియాలో మూడు పక్కల మూసివున్నదానిలో రోడ్డుకు గ్రామము చేయుట.

రూపాయిలు మొత్తం రు. 1550-0-0
టెండరు ధరావతు రు. 77-8-0

ఇతర వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనగలరు. టెండర్లు రూపాయలు షెడ్యూలు కొనుగోలు చేసి ప్రతిదారులు గారిచే వివరాలివ్వబడవచ్చును.

(సం) మన్నె శ్రీరాములు,
ప్రతిదారులు,
18-11-55. కొత్తపేట మండలాధికారి.

ఆంధ్ర ప్రభుత్వము
(విద్యుచ్ఛక్తి శాఖ)

మూడ్‌కంప్ హైడ్రో యిలెక్ట్రిక్ స్కీము. పిల్లర పని కంట్రాక్టు

1. "డైవర్షన్ బ్యారేజి మరియు కాలువ అలంకారము (డెకరేటింగ్) నిర్మాణము"చేయుటకుగాను ఈ క్రింద పంతిలో చేసినవారికి 2-12-1955 తేదీ మొదటి 3 గంటల లోగా గానీ, లేదా అంతకు ముందు గానీ చేరేటట్లు సీలు చేసిన టెండర్లు పంపాలని క్రింద పంతిలో కోరుకున్నారు. సీలు చేసిన కవరుపైన "డైవర్షన్ డామ్‌మీద రోడ్డు బ్రిడ్జి డెకరేటింగ్ నిర్మాణము" అని వ్రాయవలెను.

2. టెండరు నోటీసు, డ్రాయింగులు, షెడ్యూల్ 15-11-1955 తేదీన, లేక ఆ తేదీ తర్వాత లభిస్తుంది. వాటికి గాను రు. 10-2-6 చెల్లించి, (1) క్రింద పంతిలో చెప్పిన వారి నుండి, మరియు (2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ & హైడ్రాలిక్ డివిజన్ 1, ఆంధ్ర స్టేట్, నెం. 20, రట్‌లాండ్ గేట్, మంగళం కాలనీ, మద్రాసు-8, వారిదుంచి గానీ ఆఫీసు పని చేయు వేళలలో పొందవలెను. రు. 10-2-6 లు "P. W. III-ఇతర బిల్లింగులు-జనులు-సూపరింటెండింగు ఇంజనీరు, మూడ్‌కండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, మూడ్‌కండ్" వారి పేరుపై చెల్లించవలెను. వి పరిష్కారములలోను ఈ పొమ్ము వాపసు యివ్వరు.

3. బయానా పొమ్ము గా రు. 5,600 (అయిదువేల ఆరు వందలు రూపాయలు మాత్రము) చెల్లించి, పొందిన పత్రాలను టెండరుకు జతపరచవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
మూడ్‌కండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమ్,
మూడ్‌కండ్, (మార్గం) వాల్తేరు R.S..
కోరాపుట్ జిల్లా: తంతివిలాసం.
"Dudumenger Machkund"

R.M.D.C.
CROSSWORDS. BANGALORE
WINNING LINE
CROSSWORD No. 306
CLOSED IN BANGALORE
19—11—55
2211 2221 1111 19122
R.M.D.C. MYSORE LTD.
BANGALORE.



రాష్ట్ర వార్తలు

గుంటూరు

శ్రీశ్రీ శ్రీవాసమతి యాజమాన్యాన శ్రీ కె. శ్రీలా జన్మదినోత్సవం జరిగింది. తెలుగ విద్యార్థుల పనితీర్పుపోటీలు పిల్లల ఆటలపోటీలు జరిగినవి. పాలకుర్తి పరిసరప్రాంతాలు బహుమతులు పంచి పెట్టారు. వి. రామమోహనరావుగారు సభలో పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం

కారణ గ్రంథాల యం లో టంగుటూరి ప్రకాశంపంతులుగారి ఛాయాచిత్రాన్ని ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షుడు కె. నాగేశ్వరరావు గారు ఆవిష్కరించారు. సభకు స్థానిక పరిషత్ అధ్యక్షులు శ్రీ విశ్వనాథం, కా. గోపాలరావు గారలు అధ్యక్షత వహించారు.

ఒంగోలు

ఒంగోలు, నవంబరు 17 : ఒంగోలు పోలీసులేటిపు అర్బన్ బ్యాంకు అధికారులు ఇటీవల ఒక బహిరంగసభతో ప్రారంభించి కొనసాగిస్తున్న పాలు జరిపారు. స్థానిక కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వి. సుబ్బయ్యగారి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ వి. సుబ్బయ్య, శ్రీ కె. వి. ఆచార్య, శ్రీ కె. రామచంద్రరావు, శ్రీ కె. వి. ఆచార్య, వి. రామచంద్రరావు, శ్రీ కోటిరెడ్డి పథకాలోపన్యసించి ప్రసంగించారు. స్వేచ్ఛతో అక్షరాలు శ్రీ ధీమాన్ శ్రీ అభినందనలు తెలిపారు.

మండువావారి పాలెం

ఇక్కడ 14 వ తేదీని శ్రీ శ్రీశ్రీ శ్రీ రంగనాథస్వామి జన్మదినోత్సవ సభ జరిగింది. సభలో ఇక్కడ పాఠశాల వి. శివరామమూర్తి, యస్. వీరాచారి గార్లు ఉపన్యసించారు.

నర్సారావుపేట

శ్రీ శ్రీశ్రీ జన్మదినోత్సవం సందర్భంలో జరిగిన సభకు కొ. అ. మన్నారాయణోపాధ్యాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఇ. సీతారామరాజు, ఎస్. రాజు మంత్రి రావు, ఎస్. రాజు కొ. గారలు మాట్లాడారు. పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

కురిచేడు

కురిచేడు కిష్కిన్ధ కాలేజ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ఎన్నికైనారు. మంగళ కార్యదర్శి వివరాలు ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. ప్రభాకరం, ఆర్. వేణుగోపాల్, వి. కొలుసుబ్బారావు, కోశాధికారి శ్రీ కంగరాజు. సంకటరమణయ్య.

చీపురుపల్లి

ఈనెల 9 వ తేదీన వి. సత్యనారాయణగారి అధ్యక్షతన రైతు జన్మదిన సభలో శ్రీయుతులు జి. రమణ మూర్తి, వి. అప్పలనాయుడు, ఎస్. వెంకటేశ్వర్లుగారలు మాట్లాడారు. మంగళూరు మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీ కె. భాగవతులు పాల్గొన్నారు.

కొణిజర్ల

పండితాగారు పెటూరా కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ మామిడి శేషయ్య, కొడుమూరు విశ్వనాథం, పాతకులారి రాఘవయ్యగారల గౌరవార్థం శ్రీ రాజు చంద్రబాల భక్తగ్రంథాలయంలో విందు జరిగింది. సభకు వల్లభనేని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి రేపాల బుచ్చిరామయ్య శ్రీ షి. గా రు అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు వి. ఎస్. రామారావు, వి. రామలింగేశ్వరరావు, వి. చక్రధరరావు గా రలు మాట్లాడారు.

నర్సారావుపేట

శ్రీ శ్రీశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సభకు కొ. అ. మన్నారాయణోపాధ్యాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఇ. సీతారామరాజు, ఎస్. రాజు, ఎస్. రాజు గారలు మాట్లాడారు. పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

కురిచేడు

కురిచేడు కిష్కిన్ధ కాలేజ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ఎన్నికైనారు. మంగళ కార్యదర్శి వివరాలు ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. ప్రభాకరం, ఆర్. వేణుగోపాల్, వి. కొలుసుబ్బారావు, కోశాధికారి శ్రీ కంగరాజు. సంకటరమణయ్య.

చీపురుపల్లి

ఈనెల 9 వ తేదీన వి. సత్యనారాయణగారి అధ్యక్షతన రైతు జన్మదిన సభలో శ్రీయుతులు జి. రమణ మూర్తి, వి. అప్పలనాయుడు, ఎస్. వెంకటేశ్వర్లుగారలు మాట్లాడారు. మంగళూరు మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీ కె. భాగవతులు పాల్గొన్నారు.

కర్నాటక రాష్ట్రం ఏర్పాటు శ్రేయస్కరం

కాంగ్రెస్ ఉపసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 19: కర్నాటకరాష్ట్ర నిర్మాణం మైసూరు ప్రజలకూ, మొత్తం దేశమంతటికీ శ్రేయస్కరమని కాంగ్రెసు కార్యవర్గపు ఉపసంఘం తీర్మానించింది.

మైసూరు, కూర్గు, మైసూరు కాదు, మలబారులలోని కన్నడ ప్రాంతాలను, కూర్చునూ కలిపి కర్నాటక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయటం అవసరమని ఉప సంఘం సూచించింది.

ఈ ఉప సంఘంలో శ్రీ నిజలింగప్ప, శ్రీ దేశాయ్, శ్రీ ఢేబర్, మౌలానా ఆజాద్ లు సభ్యులు.

కార్యవర్గం ఆగస్టు 18, 19 తేదీలలో సమావేశమై కర్నాటక రాష్ట్ర నిర్మాణాన్ని సమర్థించాలని అభిప్రాయపడ్డదనీ, అయితే మైసూరులోని ప్రత్యేకంగా ఉండాలన్న కొందరి అభిప్రాయాలను ఈ ఉపసంఘం అనుమానిస్తూ పునఃపరిశీలన చేసిందనీ, ఈ వర్షపు నుండి మైసూరు కర్నాటక రాజ్యపాలన సంస్థలు కొన్ని ఉపసంఘాన్ని కలుసుకున్నవనీ ఉపసంఘం తీర్మానం వివరించింది.

మైసూరు శాసనసభలో గలభా

బెంగుళూరు, నవంబరు 19 : రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం నివేదిక మీద మైసూరు శాసన సభ జరుగుతున్న సమావేశాలలో కూడా గలభా జరిగింది. సభలో ఇక్కడ ఇబ్బంది పెట్టారు. శ్రీ కె. శివరామమూర్తి, యస్. నిజలింగప్ప గారు మాట్లాడారు.

తాడేపల్లిగూడెం

కారణ గ్రంథాల యం లో టంగుటూరి ప్రకాశంపంతులుగారి ఛాయాచిత్రాన్ని ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షుడు కె. నాగేశ్వరరావు గారు ఆవిష్కరించారు. సభకు స్థానిక పరిషత్ అధ్యక్షత వహించారు.

ఒంగోలు

ఒంగోలు, నవంబరు 17 : ఒంగోలు పోలీసులేటిపు అర్బన్ బ్యాంకు అధికారులు ఇటీవల ఒక బహిరంగసభతో ప్రారంభించి కొనసాగిస్తున్న పాలు జరిపారు. స్థానిక కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు. శ్రీ వి. ధీమాన్ శ్రీ ఛిత్రుల జాన్సన్‌లు పాల్గొన్నారు. శ్రీయుతులు వి. కాశీనాథరావు, యస్. కృష్ణమోహనరావు శర్మ, ఆర్. యస్. రామచంద్రప్రభు జి. వి. ఆచార్య వి. రామచంద్రప్రభు, శ్రీ కోటిరెడ్డి పథకాలోపన్యసించి ప్రసంగించారు. స్వేచ్ఛతో అక్షరాలు శ్రీ ధీమాన్ శ్రీ అభినందనలు తెలిపారు.

మండువావారి పాలెం

ఇక్కడ 14 వ తేదీని శ్రీ శ్రీశ్రీ శ్రీ రంగనాథస్వామి జన్మదినోత్సవ సభ జరిగింది. సభలో ఇక్కడ ఇబ్బంది పెట్టారు. శ్రీ కె. శివరామమూర్తి, యస్. వీరాచారి గార్లు ఉపన్యసించారు.

సర్వారావుపేట

శ్రీ శ్రీశ్రీ జన్మదినోత్సవం సందర్భంలో జరిగిన సభకు కొ. అ. మన్నారాయణోపాధ్యాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఇ. సీతారామరాజు, ఎస్. రాజు, ఎస్. రాజు గారలు మాట్లాడారు. పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

కురిచేడు

కురిచేడు కిష్కిన్ధ కాలేజ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ఎన్నికైనారు. మంగళ కార్యదర్శి వివరాలు ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. ప్రభాకరం, ఆర్. వేణుగోపాల్, వి. కొలుసుబ్బారావు, కోశాధికారి శ్రీ కంగరాజు. సంకటరమణయ్య.

చీపురుపల్లి

ఈనెల 9 వ తేదీన వి. సత్యనారాయణగారి అధ్యక్షతన రైతు జన్మదిన సభలో శ్రీయుతులు జి. రమణ మూర్తి, వి. అప్పలనాయుడు, ఎస్. వెంకటేశ్వర్లుగారలు మాట్లాడారు. మంగళూరు మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీ కె. భాగవతులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వము
ఆహార, వ్యవసాయ శాఖ

పేలము నోటీసు నెం. II

రీజనల్ డైరెక్టర్ (ఆహారం) భారత ప్రభుత్వము, మద్రాసు, వారు "గ్రాన్ ఫోర్ట్ గో డౌన్, 24 మేయర్స్ రోడ్, పెద్దాపేట, మద్రాసు పట్టణ 1955 నవంబరు 28, 29 తేదీలలో ఈ క్రింద టన్నులలో వివరించిన చియ్యాము, ధాన్యము పేలములో విక్రయించెదరు : మద్రాసు సీటీ: 1500; ఆవడి : 2000; కడలూర్ : 6000; కాకపట్నం : 3000; విశాఖపట్టణం : 1000. మొత్తం 18500 టన్నులు. పేలము షరతులు, నిబంధనలు దరఖాస్తు చేసి, తన ఆఫీసునుండి ఉచితముగా పొందవచ్చును. జయం పొందిన పాటదారులు, పేలం ముగిసిన పుడు, ప్రకటించేవరకు మొత్తముమీద రెక్కగట్టిన పాట సొమ్ములో 10% డిపాజిటు చేయవలసి ఉండును.

AC-502 (46)

కర్నూలు కడప కాలువను అభివృద్ధి చేస్తున్నతీరు

కంట్రాక్టర్లు చెప్పినట్లే డబ్బు చెల్లింపు

[ఆంధ్రపత్రిక కర్నూలు ప్రతినిధి]

కర్నూలు-కడప కాలువ మరమ్మతు-అభివృద్ధి కార్యక్రమం అనుకున్నట్లు ఎందువల్ల జరగలేదనే విషయం పరిశీలించి ఈసారి మొత్తం పని నక్రమంగా సకాలంలో జరిగి ప్రజలడబ్బు దుర్వినియోగంకాకుండా ప్రభుత్వం తగుశ్రద్ధ వహించవలసి ఉంటుంది.

కర్నూలు జిల్లాలోని రూపొయల ఖర్చుతో 8 లక్షల ఎకరాలు పారుకొనుటానికి వీలుగా ఈ కాలవ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైంది. కొంత పని జరగింది.

పని జరగటం లేదు

అయితే ఆ పని సక్రమంగా జరగకపోవడం అభిప్రాయం ప్రబలంగా ఉన్నది. పని ప్రారంభం కాకుండానే ముందు కొంతకాలం పరిశీలన తప్పనిసరిగా జరక్కపోవడం, కంట్రాక్టర్లకు ఈ పని అప్పగించడం దీనికి ప్రధాన కారణాలని అంటున్నారు. పాతకాలపద్ధతులకు సిమెంటు కాంక్రీటు చేయడం భారతదేశంలో కల్లా మొదటి ఇదే మొదటి పాత కావచ్చు.

వెడల్పు కూడా సరిగా చూచుకోలేదు

ఈ మధ్యన కొత్తపని ప్రారంభించే ముందు వివరంగా సాంకేతిక పరిశీలనలు జరిగి ఉండవలసింది. కాని, అట్లా జరిగినట్లు కనిపించలేదు. కాలవ వెడల్పు 80 అడుగులుండుటుండేది అందరూ కేవలం 60 అడుగుల వరకూ వెడల్పు చేయాలని అనుకున్నారు. కాని, కాలవ ఎండిగానో వెడల్పు సూటవకపోతే అడుగుల వరకూ తేలికట్టు తెలుస్తున్నది. దాని మీదట ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేశారు కేవలం ఎక్కువ చేయకుండా లోతు ఎక్కువ చేయకుండా మధ్య భాగములకు ఇప్పటికంటే ఎక్కువ నీరు ఎట్లా పరిఢవరా చేస్తారో తెలియదు. సిమెంటు కాంక్రీటు చేసినా నీరు అనుకొంటున్నట్లు ఎక్కువ నీరు ప్రవహింపచేయడం సాధ్యం కాదనే అభిప్రాయం బలపడి ఉన్నది.

అజమాయిషీ వీళ్ళులేవు

నిష్కర్షగా మాట తీసుకుని కంట్రాక్టర్లకు పని ఒప్పగించక పోవడంవల్ల ఎంతపని జరిగింది స్పష్టంగా అజమాయిషీ చేసే వీలులేక కంట్రాక్టర్లు చెప్పినట్లు వారి మీదనే ఆధారపడి పైకం చెల్లించవలసి వచ్చినది తెలిసింది.

దిగువ కాలవను కలపవచ్చు

ఉంగరాలకు ఎగువను రెండుమైళ్ళలోపు తుంగభద్ర దిగువ కాలవను తీసుకువచ్చి ఈ కాలవతో కలిపితే ఎక్కువ నీరు ప్రవహించడమే కాక సమాజంగా ప్రవాహ వేగం కూడా ఎక్కువ వుతుంది.

నడమంత్రంగా వచ్చే వాటిని చూడలేదు

అదేకాక పరదలు ఎక్కువగా ఉన్నప్పుడు నీటిని బయటికి వదలడానికి అనేక తోళ్లు కూములున్నవి. అనేక వాగులు వచ్చి కాలవలో కలుస్తున్నవి. ఇటువంటి ప్రదేశాలలో సిమెంటు కాంక్రీటు పని ఎట్లా జరగాలో ముందుగా నిర్ణయం కావలసిన పనికి అటుంకం కలిగింది.

పెడుగుకూ బిచ్చానికీ ఒకే మంత్రం

అనేక ఎటుకైపు కొలతలతో నిర్ణయించాలో కూడా ఇంతవరకూ తేలినట్లులేదు. అందువల్లనే కులాలమీద సిమెంటు కాంక్రీటు చేయడం లేదని తెలుస్తున్నది. కాలువగంగుల మందం సిమెంటు కాంక్రీటు పలకలను కాలవ పొడుగునా వేస్తున్నారు. కాని కాలవ తీరుమటుకే కడి వేలయినా, ఇసుక వేలయినా, తోలియయినా పరచటంకంటే మార్పులేకుండా ఒకేరకం పని చేయడంవల్ల, అవని ఎంతవరకూ నిలచి ఉంటుందో నిలకడమీద తేలవలసి ఉన్నది. మళ్ళీ కాలవకట్టే పనిన తరువాతగాని దీనిఫలితం తెలియదు.

కంట్రాక్టర్లే కొత్త మనుష్యులు

కిందటి సంవత్సరం 42 మైళ్ళలో సిమెంటు కాంక్రీటు చేయాలనీ సంకల్పించగా ముఖ్య ముఖ్య భాగాలలో 20 మైళ్ళ పని జరిగింది. పనికి ముఖ్యంగా కావలసిన నీరు నులభంగా దొరకక పోవడం ఇందుకొక కారణంగా చెబుతున్నారు. అదీ కాక తమపని కంట్రాక్టర్లకు కొత్త.

కంట్రాక్టర్లపంటపండించారు

కిందటి సంవత్సరం కాలువలో కూడా నిరుడు కొత్త పద్ధతి అనుసరించారని తెలుస్తున్నది. తిక్కుక టెండర్లకు పనిఇవ్వక నిర్ణయించిన రేటు పై మూడేళ్ల కర్చు మొదలు రూ 10 వరకూ అదనంగా ఇవ్వడం ప్రకారం ఇవ్వడం జరిగిందట. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ఎక్కువనీ, దానిపై అదనంగా ఇవ్వడం వల్ల కంట్రాక్టర్లపంట పండిందనీ ప్రచారం జరుగుతున్నది. 10×10×14 అంగుళాలు సిమెంటే కాంక్రీటే చెయ్యడానికి మీటరుకు రూ 55 వరకూ అవుతుందని అంచనా. కాని, ప్రభుత్వమే రూ. 48 నుంచి రూ. 50 వరకూ రేటు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

కంట్రాక్టర్లు ఎగబడుతున్నారు

అలాంటి సవరణలు గావచ్చిన ఇటీవల టెండర్లు పిలిచినప్పుడు కంట్రాక్టరు ఎగబడినట్లు కనిపిస్తున్నది. ఈ సంవత్సరం జరుగవలసినపని టెండర్లు పిలిచారు. అయితే 44 వ మైలునుంచి 60 వ మైలు వరకూ అంటే 16 మైళ్ళలో సిమెంటు కాంక్రీటు పనులు 1½ అడుగుల వెడల్పు 2 అంగుళాల మందం కాకపోయినదని పరిశీలించాలని ఉద్దేశించినట్లు తెలుస్తుంది. కాలవగట్టు పరిపక్వ పడితే వచ్చేసంవత్సరం కాలవ ఎండిపోయినప్పుడు ఆ కాలవను ప్రక్కగా నీళ్ళు వాటిని ఎత్తుపోయే అవకాశం ఉన్నది. ఇంతకూరం కాలవ పెట్టడం కూడా సాధ్యంకాదు.

ప్రభుత్వబాధ్యత

కర్నూలు-కడప కాలువను జనవరి మొదటి తేదీ నుండీ ప్రభుత్వం ప్రకటించారు. మిగతా 80 మైళ్ళ పనికి కూడా టెండర్లు పిలిచారు. కనుక గతాను భవాన్ని దృష్టిలో పెట్టుకొని పని సక్రమంగా పకోలంలో జరిపించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.

కంట్రాక్టర్ల పనిని చూడాలి

పాధ్యమైనంత వరకూ కర్నూలు జిల్లా తొలి టెండర్లను అంగీకరిస్తే నీ బాగుంటుంది. పని పకోలంలో పూర్తి కాకపోతే నిరుడు కంట్రాక్టు తీసుకుని పని పూర్తిచేయలేక పోయిన వారికి ఈ సంవత్సరం మళ్ళీ అదేపని పని కంట్రాక్టు ఇచ్చే విషయం ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించాలి.

ఆ యంత్రాలు పని చేయలేదు

నిరుడు మందుగానే 48 మైళ్ళ పొడవునా విద్యుచ్ఛక్తి పద్ధతులు తీగలు వేయించారు. కంట్రాక్టర్లకు అదేదు విద్యుచ్ఛక్తితో పనిచేయగల సిమెంటు కాంక్రీటు కలిపే 36 యంత్రాలు కొన్నారు. కాని, వాటిని పూర్తిగా పనిలో పెట్టినట్లు కనిపించదు. ఒకవేళ కాలవలు తెరిచేముందు కొన్నింటిని ఉపయోగించినా విద్యుచ్ఛక్తి సరిగా సప్లయి కాక అది సరిగా పని చెయ్యలేదు. కనుక అటు పంటి అటుంకం తప్పకుండా కాలువలు మందు గా మే జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కంట్రాక్టర్లకు అదేదు ఇచ్చేందుకు తెప్పించిన పరికరాలను పూర్తిగా వాడకంలో పెట్టి పని సక్రమంగా జరిపించి పిలిచిందివరకూ ఖర్చు తగ్గించి, అదాయం పనుకూర్చుకోవానికి ప్రభుత్వం కృషి చెయ్యాలి.

సమితిలో కొత్త సభ్యుల సమస్య

అభిప్రాయభేదాల కొనసాగింపు

న్యూయార్కు, నవంబరు 19 : సమితిలో కొత్తగా 18 దేశాలకు ప్రవేశం కలిగించడం విషయమై అగ్రరాజ్యాల మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి. నిజానికి పక్షపాటు చేసుకుంటూ ఇవాళ ఒక ప్రయత్నం చేశారు గాని అది సాగినట్లేదు.

ఈ 18 దేశాలను ఏక మొత్తంగా ప్రవేశపెట్టించడానికి వెనకా ఒక తీర్మానాన్ని అన్ని దేశాలతోను సంప్రదించింది. ఇంతవరకు వచ్చిన జాతులను బట్టి బయటి మంగోలియా విషయమై అమెరికా తిరగబడుతోంది. అదేకానికి ప్రవేశం ఇవ్వడంలేదు కలలేదని అమెరికా వాదం. సమస్య ఆవాదాన్ని అమోదించడంలేదు. అమంగోలియాసూచనా ప్రవేశంఇస్తేనే ఈ పేర్పాటుకు తాను అంగీకరించగలమని స్పష్టంచేసింది.

పత్రికాసమావేశంలో శ్రీ శేషాద్రి ప్రసంగించారు. ఆకాశవాణి ప్రధానాధికారి శ్రీ కె. సి. మధుర్ శేషం వివిధ ప్రాంతాలలోగల జానపద గేయాలను రికార్డుచేసి భద్రపరుస్తుందన్నారు.

సాంకేతిక పరిశీలన లేకుండానే మరమ్మతు

కర్నూలు కడప కాలువను అభివృద్ధి చేస్తున్నతీరు

కంట్రాక్టర్లు చెప్పినట్లే డబ్బు చెల్లింపు

[ఆంధ్రపత్రిక కర్నూలు ప్రతినిధి]

కర్నూలు-కడప కాలవ మరమ్మతు-అభివృద్ధి కార్యక్రమం అనుకున్నట్లు ఎందువల్ల జరగలేదనే విషయం పరిశీలించి ఈసారి మొత్తం పని నక్రమంగా సకాలంలో జరిగి ప్రజలడబ్బు దుర్వినియోగంకాకుండా ప్రభుత్వం తగుశ్రద్ధ వహించవలసి ఉంటుంది.

కర్నూలు జిల్లాలోని రూపొయల ఖర్చుతో 8 లక్షల ఎకరాలు పారుకొనుటానికి వీలుగా ఈ కాలవ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైంది. కొంత పని జరగింది.

పని జరగటం లేదు

అయితే ఆ పని సక్రమంగా జరగకపోవడానికి అభిప్రాయం ప్రబలంగా ఉన్నది. పని ప్రారంభం కాకుండానే ముందు సాంకేతిక పరిశీలన తప్పనిసరిగా జరక్కపోవడం, కంట్రాక్టర్లకు ఈ పని అప్పగించడం దీనికి ప్రధాన కారణాలని అంటున్నారు. పాతకాలపద్ధతులకు సిమెంటు కాంక్రీటు చేయడం భారతదేశంలో కల్లా మొదటి ఇదే మొదటి పాత కావచ్చు.

వెడల్పు కూడా సరిగా చూచుకోలేదు

ఈ మధ్యన కొత్తపని ప్రారంభించే ముందు వివరంగా సాంకేతిక పరిశీలనలు జరిగి ఉండవలసింది. కాని, అట్లా జరిగినట్లు కనిపించలేదు. కాలవ వెడల్పు 80 అడుగులుండుటుండేది అందరూ కేవలం 60 అడుగుల వరకూ వెడల్పు చేయాలని అనుకున్నారు. కాని, కాలవ ఎండిగానో వెడల్పు సూటవకపోతే అడుగుల వరకూ తేలికట్టు తెలుస్తున్నది. దాని మీదట ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేశారు కేవలం ఎక్కువ చేయకుండా లోతు ఎక్కువ చేయకుండా మధ్య భాగములకు ఇప్పటికంటే ఎక్కువ నీరు ఎట్లా పరిఢవరా చేస్తారో తెలియదు. సిమెంటు కాంక్రీటు చేసినా నీరు అనుకొంటున్నట్లు ఎక్కువ నీరు ప్రవహింపచేయడం సాధ్యం కాదనే అభిప్రాయం బలపడి ఉన్నది.

అజమాయిషీ వీళ్ళులేవు

నిష్కర్షగా మాట తీసుకుని కంట్రాక్టర్లకు పని ఒప్పగించక పోవడంవల్ల ఎంతపని జరిగింది స్పష్టంగా అజమాయిషీ చేసే వీలులేక కంట్రాక్టర్లు చెప్పినట్లు వారి మీదనే ఆధారపడి పైకం చెల్లించవలసి వచ్చినది తెలిసింది.

దిగువ కాలవను కలపవచ్చు

ఉంగరాలకు ఎగువను రెండుమైళ్ళలోపు తుంగభద్ర దిగువ కాలవను తీసుకువచ్చి ఈ కాలవతో కలిపితే ఎక్కువ నీరు ప్రవహించడమే కాక సమాజంగా ప్రవాహ వేగం కూడా ఎక్కువ వుతుంది.

నడమంత్రంగా వచ్చే వాటిని చూడలేదు

అదేకాక పరదలు ఎక్కువగా ఉన్నప్పుడు నీటిని బయటికి వదలడానికి అనేక తోళ్లు కూములున్నవి. అనేక వాగులు వచ్చి కాలవలో కలుస్తున్నవి. ఇటువంటి ప్రదేశాలలో సిమెంటు కాంక్రీటు పని ఎట్లా జరగాలో ముందుగా నిర్ణయం కావలసిన పనికి అటుంకం కలిగింది.

పెడుగుకూ బిచ్చానికీ ఒకే మంత్రం

అనేక ఎటుకైపు కొలతలతో నిర్ణయించాలో కూడా ఇంతవరకూ తేలినట్లులేదు. అందువల్లనే కులాలమీద సిమెంటు కాంక్రీటు చేయడం లేదని తెలుస్తున్నది. కాలువగంగుల మందం సిమెంటు కాంక్రీటు పలకలను కాలవ పొడుగునా వేస్తున్నారు. కాని కాలవ తీరుమటుకే కడి వేలయినా, ఇసుక వేలయినా, తోలియయినా పరచటంకంటే మార్పులేకుండా ఒకేరకం పని చేయడంవల్ల, అవని ఎంతవరకూ నిలచి ఉంటుందో నిలకడమీద తేలవలసి ఉన్నది. మళ్ళీ కాలవకట్టే పనిన తరువాతగాని దీనిఫలితం తెలియదు.

కంట్రాక్టర్లే కొత్త మనుష్యులు

కిందటి సంవత్సరం 42 మైళ్ళలో సిమెంటు కాంక్రీటు చేయాలనీ సంకల్పించగా ముఖ్య ముఖ్య భాగాలలో 20 మైళ్ళ పని జరిగింది. పనికి ముఖ్యంగా కావలసిన నీరు నులభంగా దొరకక పోవడం ఇందుకొక కారణంగా చెబుతున్నారు. అదీ కాక తమపని కంట్రాక్టర్లకు కొత్త.

కంట్రాక్టర్లపంటపండించారు

టెండర్లు పిలవడంలోకూడా నిరుడు కొత్త పద్ధతి అనుసరించారని తెలుస్తున్నది. తిక్కుక టెండర్లకు పనిఇవ్వక

ఆకాశవాణి

మంగళవారం నవంబరు 22

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6-55 ప్రభాత సంగీతాలు 7 కి వా. 7-15 సుప్రభాత సమయ 7-30 సుప్రభాతం సమయ 8 అం వా.

మ॥ 12-30 మా॥ పాటలు పిల్లలకోసం కథలు (ప్రసంగం) ఎ. శారద 1 ఎ సమయ 1-40 హిందీ వా. 1-50 తె వా. 2 ఎ సమయ 2-15 ఉ॥ పాటలు రాము రాజియము (ప్రసంగము) 4 ప్రా॥ పాటలు.

సా॥ 5-30 శ్రీ. శ్రీ శ్రీ శ్రీ రామకృష్ణ శ్రీ, పిన 6 సంగీతము 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక సమాచారము 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 పురాణ కాలక్షేపం 7-30 తిరుమల (కి) 7-45 సంస్కృతి వాహిని: భారతదేశము, ప్రాచీనములు (ప్రసంగం) 8 వాళ్ళంపనపాసు టి. శేషయ్య, వేణుమిలిస్ వి. రత్నమాల, మృదంగం 9 అం వా. 9-15 యువజనసంస్థ

ఎగుమతుల లాభంలో ఉత్పత్తిదారులకు వాటా

లభించేటట్టు చూడాలని వేరుశనగ రైతుల విజ్ఞప్తి

పత్తెపల్లి, నవంబరు 19: "వేరుసెనగనూనెను ఇతరప్రాంతాలకు ఎగుమతి చేయడంవల్ల వచ్చే లాభంలో ఉత్పత్తిదారులకు సక్రమమైన వాటా లభించే యేర్పాట్లు చెయ్యాలి. పంట రైతులచేతులలోకి వచ్చి మార్కెట్టుకు సిద్ధమయ్యేలోగానే ప్రభుత్వం ఎగుమతి కోటాలను నిర్ణయిస్తే వ్యవసాయదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది" అని గుంటూరుజిల్లా వేరుసెనగ ఉత్పత్తిదారుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ ప్రెసిడెంట్ ఎస్. కొత్తి రఘురామయ్యగారు సూచించారు.

ఆహారధాన్యాలవిషయంలో రాష్ట్రం స్వయంపోషకమైన దంటూ రఘురామయ్యగారు ఇట్లా అన్నారు "వేరుసెనగ, పొగాకు, మిర్చి, పసుపువంటి వాణిజ్యపంటలవల్ల రాష్ట్రానికి చాలా ఆదాయం సమకూరుతున్నది.

"అభివృద్ధి ప్రణాళికలు అమలుజరుపడానికి ప్రభుత్వానికి డబ్బు కావాలి. ప్రజలవద్దనే ప్రభుత్వం డబ్బు సేకరించాలిగదా అంటే ప్రజలు పచ్చపచ్చగా ఉంటేనేగాని పన్నులరూపంలో గాని, అప్పులరూపంలోగాని ప్రభుత్వానికి వాటాసుడబ్బులు రావన్నమాట

"రైతులు పచ్చపచ్చగా ఉండాలంటే పంటలకు తగినధరలు రావాలి. మనరాష్ట్రంలో అన్నిప్రాంతాలలోను అన్నిపంటలూ పండడంలేదు కొన్ని ప్రాంతాలలో కొన్నిపంటలు మాత్రమే పండుతున్నవి అన్నిపంటల విషయంలోనూ రక్షణ అభివృద్ధి పెద్దతులు అమలు జరిగినప్పుడే అన్నిప్రాంతాలకూ ప్రయోజనం

"మన రాష్ట్రంలో 18 లక్షల ఎకరాలలో 7 లక్షల 50 వేల టన్నుల వేరుసెనగకాయ పండుతున్నది గుంటూరు జిల్లాలో ఏటా 4 లక్షల ఎకరాలలో 80 వేల టన్నుల వేరుసెనగ పండుతున్నది కర్నూలు, అనంతపురం జిల్లాల తరువాత పంటకు గుంటూరుజిల్లా ప్రధానమైనది. కనుక ఈ జిల్లాలో పొగాకు ఎంత ముఖ్యమైనదో వేరుసెనగ కూడా అంతే ముఖ్యమైనదని విజ్ఞప్తి చేస్తున్నది

"ఈ అన్నిపంటలకూ తగిన రక్షణ, అభివృద్ధిమార్గాలు ఏర్పడినప్పుడు అన్నిప్రాంతాలలోని రైతులూ అభివృద్ధి చెందే మార్గాలు ఏర్పడగలవు. రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధిచెందాలనే దృష్టితో చూస్తే ఏ ఒక్క పంట విషయంలోనూ ఉదాసీనత పనికిరాదని స్పష్టమవుతున్నది.

"వేరుసెనగ నూనెను అనేకరకాలుగా ఉపయోగిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు ఈ ఎగుమతులవల్ల వచ్చే లాభంలో రైతులకు న్యాయంగా రావలసిన లాభం వచ్చేందుకు వినియోగపడే మార్గాలను అన్వేషించాలి.

"వేరుసెనగనూనె ఎగుమతి కోటా మార్చి నెలవరకూ నిర్ణయించారట అప్పటివరకూ ధరలు చాలా మందకొడిగా ఉంటవి. మార్చిలో ఎగుమతి కోటాలు నిర్ణయించడం మార్కెట్ ఘరుకుగా పాటుడం, ధరలు పెరగడం జరుగుతవి అందువల్ల లాభమంతా దళారులకే లభిస్తుందిగాని రైతులకు ప్రయోజనమేమీ ఉండదు. పంట ఎగుమతికి సిద్ధం అయ్యేలోపుగా ఎగుమతి కోటాలు నిర్ణయించే విషయమై కేంద్రప్రభుత్వం శీఘ్రంగా ఆలోచించగలదని ఆశిస్తున్నాను"

"ఒకవేళ ఆయేర్పాటు సాధ్యం కాకపోతే, చేతికిరాగానే రైతు పంట అమ్ముకోవలసిన ఒత్తిడి పరిస్థితిని నివారించడానికి పంట హామీపై చౌక వడ్డీలకు అప్పులిచ్చే పరపతి సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలి. ధరకనుక నిలవ చెయ్యడానికి తగిన గిడ్డంగులు కట్టించాలి తెగుళ్ళు, పురుగులవంటి చీడల నివారణకు వ్యవసాయశాఖ సహాయపడాలి"

రైతుల స్థితిగతులు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు సెలబోయిన వెంకట రామారావుగారు సభికులకు స్వాగతం చెబుతూ రైతుల స్థితిగతులను ఇట్లా వివరించారు. "రైతుల స్థితి అన్ని విధాలా దుర్భరంగా ఉన్నది కొనబోతే కొరివి అమ్మబోతే అడివి గా ఉన్నది.

"పొగాకు పంట విషయమై పంచవత్సరాలుగా ఆందోళన సాగిస్తున్నా, కష్టపడుతునే ఉన్నాం తెలుగు దేశంలో పల్లపుసీమను మినహాయించి మిగతా మెట్ట ప్రాంతాలలో వేరుసెనగ ముఖ్యమైనది ఈ మధ్య ఈ పంట బాగా పండడం లేదు పురుగు తెగులు, అతివృష్టి, అనావృష్టి వంటి తతిబాధలకేం ఉన్నవి.

"పిటికి తోడు చేతికి వచ్చిన పంటకైనా సరైన మార్కెట్లు లేవు. పంట చేతికి వచ్చేప్పుడు ధరలు పూర్తిగా క్షీణించి తరువాత అవసరాలకు ఎంతకు బడితే అంతకు పంట అమ్ముకున్న తరువాత ధరలు పెరగడం జరుగుతుంది

"ఇన్ని కష్టనష్టాలకు సహించి ఇంకా వేరుసెనగ ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించవచ్చు డబ్బుతో తప్ప తీరని తిప్పలు, చిల్లర మల్లర అక్కరలు అగుకోవగల పంట వేరెలేక పోవడమే ప్రధాన కారణం."

రాజకీయ బాధితుల దరఖాస్తులు

మరో రెండు నెలలుగడువు

ఇరుగు పొరుగు జిల్లాల్లో గూడా భూమి ఎంచుకొనే సదుపాయం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, నవంబర్ 18 :— రెవెన్యూ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతనను, శ్రీ కాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరిజిల్లాల కలక్టర్ల సమావేశం - ప్రభుత్వ అతిథి భవనంలో జరిగింది.

రెవెన్యూ బోర్డు సభ్యులు కే యం. ఉన్నితన్; కే పీ పాయి, రెవెన్యూ కార్యదర్శి యం. టి రాజు, సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశం అనంతరం చంద్రమౌళిగారు మా విలేకరితో మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ పరిపాలన గురించి స్థూలంగా చర్చలు జరిగాయనీ, రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే విషయం గూడా సమావేశంలో చర్చకు వచ్చిందనీ పై జిల్లాలు జిల్లాలలో రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే కార్యక్రమం చాలావరకు ముగిసిందనీ చెప్పారు.

దరఖాస్తుదారులకు కొంత భూమే ఇచ్చిన సందర్భంలో పూర్తి భూములు మంజూరుకై దరఖాస్తు పెట్టకు నేంగుకు, ఇప్పటినుంచి రెండు మాసములు గడువు యివ్వడమైన దనీ ఆలోచన దరఖాస్తులు పెట్టుకోవచ్చునీ చెప్పారు.

దరఖాస్తుదారులు తాము దరఖాస్తు పెట్టుకొన్న జిల్లాలలో భూమి లేనియెడల ఇరుగుపొరుగు జిల్లాలభూములకు దరఖాస్తులు పెట్టుకోవచ్చును. దీనికి కూడా రెండు నెలల గడువు యిస్తున్నట్లు చెప్పారు.

విశాఖ, శ్రీ కాకుళం, ఉభయగోదావరి జిల్లాల్లో భూమి మంజూరు నకు ఎటువంటి కష్టమూ వుండదు ఈ జిల్లాలలో ఇప్పటికే రాజకీయ బాధితులకు ఈ కార్యక్రమం జరిగిపోయింది; కొదువ జిల్లాల కలక్టర్లు అవతికాలంలో పూర్తిచేస్తామని అభియమిచ్చారు అని రెవెన్యూమంత్రి తెలియజేశారు.

విజయనగరం జిల్లా: వాణిజ్యమండలి అభ్యర్థన

విజయనగరం; నవంబరు 16. విజయనగరం కేంద్రంగా జిల్లా నిర్మాణం చాలా అవసరమని వెంటనే ఈ జిల్లాను ఏర్పాటు చేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతూ నేడు పట్టణ వాణిజ్యమండలి వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశానికి పెమ్మరాజు వెంకటరావుగారు అధ్యక్షత వహించారు.

ప్రథమంలో వెంకటరావుగారు ప్రసంగించిన తరువాత, కార్యదర్శి వారణాసి బాలయ్యగారు వార్షిక నివేదిక చదివారు తరువాత వాణిజ్యమండలి కార్యకలాపాలనూ, ఆర్థిక పరిస్థితులను అభివృద్ధిపరచే పద్ధతిగురించి చర్చ జరిగింది చర్చలో శ్రీ బి రామసింగ్, కూటూరి సూర్యప్రకాశం, వారాయణం విశ్వనాథం, అప్పన సూర్యనారాయణమూర్తి, మొదలగువారు అనేక సూచనలు చేశారు. తరువాత నూతన సంవత్సరానికి ఈ క్రిందివారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: వారాయణం విశ్వనాథం, ఉపాధ్యక్షులు కూటూరి సూర్యప్రకాశం, పిరట్ల గవరయ్య, కార్యదర్శి వారణాసి బాలయ్య, సహాయ కార్యదర్శులు: అప్పన సూర్యనారాయణమూర్తి, రామచంద్రరావు కోశాధికారి: పూసర్ల సన్యాసిపెట్టి మరి 18 మంది సభ్యులు.

తరువాత, విశాలాంధ్రను వెంటనే నిర్మించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. (స్వ వి.)

గుంటూరుపట్టణకాంగ్రెసు

గుంటూరు, నవంబరు 17: ఈ పట్టణ కాంగ్రెసు సంఘమునకు యీదినన కార్యవర్గం ఎన్నుకోబడింది అధ్యక్షులు కొత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎద్దనపూడి పుల్లయ్య, సాధారణ కార్యదర్శి చావలి సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పి కేశవరావు, కోశాధికారి. ఎస్ కోటేశ్వరరావు, సభ్యులు శ్రీయుతులు మాదాసు నాగయ్య, షేక్ మస్తాన్, ఎం. వెంకటసత్యనారాయణ, త్రిపురనేని వెంకట రమణయ్య, పి సుబ్రహ్మణ్యం, చుండూరి వెంకటరత్నంగారలు.

ఏలూరులో నెహ్రూ జన్మదినోత్సవం

బాలబాలికల పండుగ వేడుకలు

ఏలూరు, నవంబరు 17 ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ 67 వ జన్మదినోత్సవం అఖిలభారత బాలల ఉత్సవం పట్టణ కాంగ్రెసుసంఘ ఆధ్వర్యాన వైభవంగా జరిగింది

14 వ తేదీ ఉదయం కాంగ్రెసు భవనంవద్ద నెహ్రూ ఆయురారోగ్యములకొరకు సామూహిక ప్రార్థన చేసి కాంగ్రెసు కార్యకర్తలు ప్రభాతఫేరీ జరిపారు. శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ జాతీయపతాకం ఎగురవేశారు. తరువాత శాంతిచిహ్నంగా 67 పావురాలను ఎగురవేశారు.

వేలకొద్ది బాలబాలికలు, నెహ్రూ పటంతో పురవీధుల నూరేగారు గోపాలకృష్ణా టాకీసులో నెహ్రూ, రష్యా, చైనాల పర్యటన, యితర ఫిలిములు బాలబాలికలకు ఉచితంగా చూపెట్టారు ఏటూరు పౌరులు యూనియను వారు బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

సాయంకాలం కొమ్మారెడ్డి సూర్యనారాయణ (పౌరమైంటు సభ్యుడు) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది శ్రీమతి దేవరభోట్ల జ్యోతిర్మయి జాతీయగీతాలు పాడారు. శ్రీ మాలే కృష్ణారావు (పట్టణ కాంగ్రెసు కార్యదర్శి) శ్రీమతి పి అమ్మన్నరాజా డా॥ మూర్తి, శ్రీ పి రామచంద్రసేన, పి వెంకటనారాయణ, శ్రీ కంచర్ల మోహన్ ఉపన్యసించారు. అనంతరం బాలానందసంఘంవారు నృత్య, వాద్య, నైజానిక ప్రదర్శనాలను చేశారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్తిరామకృష్ణారావు వందనసమర్పణ చేశారు.

పరిసర గ్రామాలలో

శ్రీ నెహ్రూ జన్మజన్మోత్సవం భీమడోలు జాతీయ విశాఖ కేంద్రం ఆధ్వర్యాన భీమడోలులోనూ, ఉపకేంద్రాలు గుండుగొలను, వాడులపేరువుని పోడు, ముదునూరు, గోపన్నపాలెం, విజయరాయి, తిరుమలపాలెం, దొరసానిపాడు, కేశరం గ్రామాలలో అతి వైభవంగా జరిగింది. ప్రతిచోటా ఉదయం నెహ్రూ ఛాయాచిత్రం ఊరేగింపు, బాలబాలికలకు ఆటలపోటీలు, పాటలు, కళలపోటీలు, నైజానిక ప్రదర్శనాలు జరిగాయి. బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ పి సత్యనారాయణ భీమడోలులో బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు ప్రతి కేంద్రంలోనూ జాతీయ విశాఖ కార్యనిర్వాహకుల తిరుపున రు. 50 గ్రామస్థులచే రు 50 బహుమతుల క్రింద ఖర్చు చేశారు. జిల్లా ప్రణాళికోద్యోగి శ్రీ పి. బాలకృష్ణ హానుల కవునిపాడు, ముదునూరు, భీమడోలు, గోపన్నపాలెం కేంద్రాలు సందర్శించారు గోపన్నపాలెంలో జరిగిన ఉత్సవాలకు శ్రీ పి. వి రత్నం అధ్యక్షత వహించారు

వస్త్రదానం

జిల్లా పంచాయితీ సమితి తరుపున పంచాయితీ అధికారి శ్రీ పి వి. రెడ్డినాయుడు భీమడోలు గ్రామంలో నిన్న 60 మంది ఎరుకుల కుటుంబములవారికి దుప్పట్లు పంచిపెట్టారు ఆ సందర్భంలో శ్రీ పి బాలకృష్ణ, శ్రీ రెడ్డినాయుడు ప్రభుత్వం వెనుకబడిన జాతర్ల వారికి హరిజనులకు చేస్తున్న సేవ పదుపాయములను వివరించారు. (స్వ వి)

ఏటికొప్పాక పంచదార మిల్లు కార్మిక కార్యవర్గము

ఏటికొప్పాక, నవంబరు 18: ఈ నెల 18 వ తేదీ దార్లపూడిలో ఏటికొప్పాక పంచదారమిల్లు కార్మికసంఘ సర్వసభ్య సమావేశము సంఘ అధ్యక్షులు కే ఎస్. శాస్త్రిగారి అధ్యక్షతను జరిగినది సుమారు 400 మంది కార్మికులు పాల్గొన్నారు. కొప్పాక మిల్లులోని కార్మికుల సమస్యలు గురించిన్నీ, గత సంవత్సరము యూనియన్ సాధించిన కార్యక్రమం గురించి అధ్యక్షులు ఉపన్యసించిన తరువాత, కార్యదర్శి శ్రీ శాంతెట్టి కృష్ణమూర్తిగారు ప్రతిపాదించిన జమఖర్చు లెఖ్ఖలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి. తరువాత నూతన సంవత్సరమునకు ఈ క్రిందివారి నికార్యవర్గముగా ఎన్నుకొన్నారు.

గౌరవాధ్యక్షులు: డాక్టరు లంకసుందరం, అధ్యక్షులు: కె.ఎస్ శాస్త్రి ఉపాధ్యక్షులు బి రాజగోపాలరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ శెట్టి కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి. ఎ కనకరాజు, కోశాధికారి. పప్పల అప్పారావు, సభ్యులు. బి ఎస్ ఎస్. మూర్తి, షేక్ బాలీషా, కొల్లి అప్పలకాసులు, సేనాపతి అప్పనాయుడు, దప్పగిరి, బొందలపు కామయ్య, పైలారు ఆదినారాయణ, గంగేపల్లి నూకరాజు, బి గోవిందరాజులు, గట్టెం వీరాస్వామి, టి జగన్నాథరాజు, మహమ్మద్ ఖాన్ గారలు.

తిరుపరి యలమంచిలి నర్సీపట్నం తాలూకాల రైతుకు ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షులైన ఎన్ వి రమణగారు చెరుకు ఉత్పత్తిదారుల కార్మికుల సమస్యలు గురించి ఉపన్యసించారు.

ఆంధ్రులు ఎందువల్ల పోటీలలో పాల్గొనరు?

పట్టుదలతో పనిచేయాలని విద్యార్థులకు హితవు

గుంటూరు, నవంబరు 18 "ఈ కళాశాల విద్యార్థులలో ఎవరైనా అఖిల భారత ఉద్యోగుల పరీక్షలలో నెగ్గిన వారున్నారా? అఖిల భారత ఉద్యోగములలో ఆంధ్రులు చాల కొద్దిమంది మాత్రమే యున్నారు ఈ ఉద్యోగ పరీక్షాపోటీలలో ఎక్కువమంది ఆంధ్రులు పాల్గొనటం లేదు ఎందుచేత? తెలివితేటలలో ఆంధ్రులకు లోటు లేదు కాని పట్టుదలకష్టపడి పని చేయటం తక్కువ. విద్యార్థుల నీపరీక్షలకు సక్రమంగా తిరిగీరు చేయాలి. ఆంధ్రులుతప్ప యితరు లెవ్వరు ఆంధ్రరాష్ట్రంలో ఉద్యోగులుగా నుండకూడదు అని చెప్పేటంతి సంకుచిత దృక్పథం కలవాడిని కాను నేను కాని వీలైనంతమంది ఆంధ్రులు యీ ఉద్యోగాలలో ప్రవేశించాలని, ఎక్కువ అవకాశాలు ఆంధ్రులకే లభించేటందుకు కృషి చేయాలని కోరటంలో తప్పేమీ లేదు" అని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్ర క్రైస్తవ కళాశాల 70 వ వార్షికోత్సవసభ కధ్యక్షత వహిస్తూ అన్నారు

ఈ ఉత్సవం నిన్న సాయంకాలం కళాశాల చావిడిలో జరిగింది. హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, అడ్వకేట జనరల్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలమంది విచ్చేశారు

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రధానాచార్యులు శ్రీ టి ఎస్. పాలసుతో సహా కళాశాలధీపతం చేరగానే, కళాశాల సైనిక శిక్షార్థిదళం వారికి గౌరవ వందనం చేశారు. వార్షికోత్సవ సంఘాధ్యక్షులు శ్రీ కె ఎం వర్గీసు స్వాగతం చెప్పారు. తెలుగు సి. హెచ్. స్వాల్లే ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమయింది శ్రీమతి స్వాల్లే చావిడిలో విద్యుత్సౌకర్యాలకు ప్రారంభోత్సవం చేశారు

ఉక్కపోసి బాధపడ్డారు

శ్రీ పాలసు ఈ పంకాల ఉదంతం తెలుపుతూ గతి వేసవిలో స్త్రీల కాలేజీపుకళ్ళబ్బారు ఈ చావిడిలో ఒక సభ జరుపుకొని గాలిలేక ఉక్కపోసి ఎంతో బాధపడ్డారని, తత్ఫలితంగా అక్కబ్బు తిరుపున జిల్లాకలెక్టరు భార్య శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాసు యీ పంకాలకు కొంత విరాళ మిచ్చారని, మీగతాది కాలేజి అధికారులు భరించి ఈ వాటికి పంకాలను సమకూర్చ కలిగారనీ అన్నారు.

అనంతరం శ్రీ గోపాలరెడ్డి ఈ కళాశాలలో నిజాయితీ, క్రమశిక్షణ, భక్తి విశ్వాసములు, సేవాభావము గరపబడటం కొనియాడతగినదని ప్రసంగంలో హైస్కూలుగా నుండి, తరువాత 16 మంది విద్యార్థులతో కాలేజిగా ప్రారంభమయి నేటికి 70 సంవత్సరములలో యింత విస్తరించిందంటే సామాన్య విషయం కాదని అన్నారు. వ్యక్తి జీవితంలో 70 సంవత్సరములు దీర్ఘకాలము కావచ్చుకాని సంస్థ జీవితములో గాని, జాతి జీవితములో గాని, కేవలముయొక్క వయస్సులో గాని అది మీలెక్కలోది కాదన్నారు కేవలం చిదువుల విషయంలోనే కాక, ఆటల విషయంలో, సాంస్కృతిక విషయాలలో విజ్ఞాన విషయాలలో, సేవారంగములో కూడా ఈ కళాశాల విద్యార్థులు కృషి చేయటం ఎంతో ప్రశంసార్హమన్నారు. ఇప్పటినుండి విద్యార్థులు అఖిల భారత పోటీ పరీక్షలలో పాల్గొనటకు కృషి చేయవలయునని ఉద్బోధించారు

అటవీమృగ సంరక్షణ

యీనెల 28 వ తారీఖున కర్నూలులో ఆంధ్రరాష్ట్ర అటవీమృగ, జీవ సంరక్షణ సంఘ ప్రథమ సమావేశం జరుగబోతున్నదని తెలిపి, అటవీ మృగాలను వాళనం చేయటం నేరంగా కూడ పరిగణించవలసి యున్నదనీ, జంతువులంటే ప్రజలు ఎక్కువ ఆదరం చూపటం నేర్చుకోవలెననీ, యువకులు విద్యార్థులు ముఖ్యంగా జంతుశాస్త్ర శాఖకు చెందిన విద్యార్థులు ఈ జంతు సంరక్షణ విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపాలని ప్రబోధించారు.

శ్రీ పాలసు కళాశాల గురించి నివేదిక సమర్పించారు. అందులో 1842 వ సంవత్సరంలో ఆంగ్లో వెర్నాక్యులర్ స్కూలు గా ఆదర్శమైన మానవులను తయారుచేసే తెంపుతో గుంటూరు లూథరన్ మిషన్ ప్రథమ మిషనరీ రెవరెండ్ ఫాదర్ జాన్ సి. ఎఫ్ హాయ్యారు యీ సంస్థను ప్రారంభించారనీ, 1888లో మద్రాసు విశ్వవిద్యాలయమునకు అనుబంధింపబడి రెవరెండు డా॥ ఎల్. బి ఉల్ఫు ప్రథమ ప్రధానాచార్యుడుగ 16 మంది విద్యార్థులతో కళాశాలగ రూపొందిందనీ, యిప్పుడు బి. ఎ, బి ఎస్. సి బి. ఇడి, కోర్సులలో సుమారు 1900 మంది విద్యార్థులతో మన జిల్లాలోని పెద్ద కళాశాలలో కొకటిగ పరిగణింపబడుచున్నదనీ తెలుపబడింది. 1898లో రెవరెండు ఉల్ఫు కృషి ఫలితంగా కాలేజి గోపురధ్వజం నిర్మాణంఅయిందని దీనికి అమెరికాలో శ్రీ వాట్సు యితర మిత్రులు గొప్పగా తోడ్పడ్డారని, మిగతా గదులు, భవనములు, చావిడి మొదలగునవన్నీ 1941 లోపుగ ఏర్పాటయినవనీ ఇదంతా కూడా అమెరికాలోని లూథరన్ చర్చికి చెందిన బాలబాలికలకు సంబంధించిన 'లూథర్ లీగు' కృషి అనీ తెలపబడింది ప్రస్తుతము ఈ కళాశాలలో బ్రాహ్మణులు 259 (పురుషులు 248, స్త్రీలు 18) మంది, బ్రాహ్మణేతరులు 1018 (పురుషులు 986, స్త్రీలు 27) మంది, క్రైస్తవులు 549 (పురుషులు 430, స్త్రీలు 119) మంది, ముస్లింలు 77 (పురుషులు 76, స్త్రీ 1) మంది చదువుకుంటున్నారనీ విశదీకరించి చదివించడం కళాశాల అధికారులు ఈ సంవత్సరం కళాశాల అధికారులు 150 మంది విద్యార్థినులకు రు 4 లక్షల ఖర్చుతో ప్రత్యేక హాస్టలు భవన నిర్మాణమునకు పూనుకొన్నారనీ భవనం పూర్తి కావచ్చిందని 1956 జనవరిలో ప్రారంభోత్సవం జరుగగల దనీ తెలిపారు

రాయ్ స్ట్రాక్ మహాశయుడు

అనంతరం శ్రీ కె రఘురామయ్య మన జిల్లాభివృద్ధిని సింహావలోకనం చేశారు తాను యీ కళాశాలకు విద్యార్థి నని అప్పటి ప్రధానాచార్యుడు డా॥ జె రాయిస్ట్రాక్ అంటే తమ కెంతో గౌరవం అని వారు విద్యార్థులలో విద్యార్థి అని అన్నారు చర్చలు మొదలయ్యే వాటలో తాను మొక్కవ శ్రద్ధ తీసుకొనేవారమనీ ఆ శిక్షణే తమకిప్పుడు అక్కరకు వస్తున్నదని, ప్రజలమన్నకలబడనీ పైకి రావాలంటే పున్నరహస్య స్వార్థము తగ్గించుకోటం సేవాభావము పెక్కువ చేయటమే సన్నారు. ఈ కళాశాలవంటి సంస్థలు యింత అభివృద్ధి చెందుతున్నదంటే వీటి మూలపురుషులు ఎంతో దూరదేశముల నుండి వచ్చి మారుమూలలకు పోయి నిస్వార్థమైన సేవ చేసిన ఫలితమే నన్నారు.

మన రాష్ట్రం ఏర్పడక ముందు మన రాష్ట్రములో పరిస్థితులు ఎంతో అలజడి కలిగించేటి అనేకమంది దేశీయాయకుల కృషి ఫలితంగా ముఖ్యంగా త్యాగమూర్తి పొట్టి శ్రీరాముల ఆత్మార్పణ ఫలితంగా మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది తత్ఫలితంగా ప్రత్యేక భాషారాష్ట్రాలు ఏర్పడాలని కోరటం శక్తాభిమానాని కేమి వ్యతిరేకం కాదని తెలిసిపోయిందన్నారు. ఆ విధంగానే తెలంగాణాయకుల ప్రజల సంపూర్ణ సహకారంతో విశాలాంధ్రకూడ ఏర్పడగల దని ఆశిస్తున్నట్టు సన్నారు. 60 సంవత్సరములనుండి నుకోట్టి ఆంధ్రులు కంటున్న కలలు తొందరలోనే ఫలింపవచ్చు నన్నారు.

శ్రీ గోపాలరెడ్డి ఉపసంహారవాక్యములలో చిక్కు సమస్యగా నిలిచియున్న విశాలాంధ్రసమస్య త్వరలోనే అతిసులభంగా పరిష్కారమయ్యే అవకాశము రానున్నదన్నారు కృష్ణానదీ మతిల్లో మనలను తెలంగాణా సోదరులను విడదీయునది కాక మనల్ని ఐక్యహృదయులనేసి మన స్నేహబంధములచే బంధించి ఒకటిగా చేయగల దని తను ఆశాభావాన్ని ప్రకటించారు

శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాసు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ జాన్ బాబ్ విలియమ్సు వందనములు సమర్పించారు. సంగీత నృత్య కార్యక్రమము అయిన తరువాత కళాశాల ఉపాధ్యాయ వర్గమువారు విశ్వకవి రవీంద్రుని విరచితము శ్రీ గోపాలరెడ్డిగారిచే ఆంధ్రకృతము అయిన 'విసర్జన' నాటకము ప్రదర్శించారు (స్వ వి)

పాలకొల్లులో బాలల దినోత్సవం

పాలకొల్లు, నవంబరు 18. వెంకటేశ్వర బాలానందసంఘ ప్రధానకార్యాలయంవద్ద శ్రీమతి వంకాయల సరోజినీదేవి అధ్యక్షతను అఖిలభారత బాలల దినోత్సవం జరిగింది. ఆ పంట శివరామయ్యగారు, సంఘ కార్యదర్శి శ్రీ గోపేటి జగన్నాథరావు పెద్దలు పండితుని జీవిత విశేషములను చెప్పుతూ బాలలదినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. 400 మంది బాలబాలికలకు పాలు పంచిపెట్టారు

లక్కపనివారు

దార్లపూడి, నవంబరు 17 ఏటికొప్పాక లక్కవస్తువుల కృత్తిదారులు 14 వ తేదీన శ్రీ కె ఎస్ శాస్త్రి అధ్యక్షతన సమావేశమై "సమాకార పారిశ్రామిక సంఘం" స్థాపించుకోవాలని నిశ్చయించారు. సంస్థలో సుమారు 100 పనివారల కుటుంబాలు వాటాదారులుగా చేరటానికి సంసిద్ధత వెల్లడించారు. శ్రీ ఎన్ వి రమణ సమావేశంలో ప్రసంగించారు. జామి సోమరాజుగారు వందనమర్పించారు.

వెంకటాధ్వరి విశ్వగుణాదర్శం

వైద్యవర్ణన

విశ్వావసు కృతాను లిద్దరు విహరించే విమానం కొంతదూరం సాగిపోయే సరికి కృతానుని కుదృష్టి వైద్యబృందం మీద పడింది. వెంటనే కృతానుడు వారిని యుద్ధానికి రెచ్చగొట్టడం ప్రారంభించాడు "ఈ వైద్యుల వ్యవహారం చూడు" వీళ్ళు మందులనీ, మాకులనీ, కషాయాలనీ, లేహ్యాలనీ ఏవేవో మాయదారి పేరులుపెట్టి, పాపం, రోగాలతో తీసుకుంటూ హాహాబాధలుపడే జనందగ్గిర డబ్బు గుంజుకొని, పొట్టలు నింపుకుంటున్నారు!

వీళ్ళకి పట్టుమని పాడే నిదానమైనా తెలియదు! ఇక వైద్యశాస్త్రమంటే చెప్పనేఅక్కరలేదుగదా! రోగలక్షణాలేవో అసలే తెలియవు! ఇక వస్తుగుణ విజ్ఞానం సంగతి చెడుగా చెప్పడం ఎందుకు?

అయినా వీళ్లు పాపాత్ము ప్రత్యక్ష యమకింకరులుగా రోగుల ధన ప్రాణాలపహరిస్తున్నారుగదా!

అసలు ఏదో ఇంత కషాయం తాగి, రెండు లంఖణాలు చెయ్యడంతోనే అన్నిరోగాలు వాటంతట అవే వదయమైపోతాయి! వైద్యులిదంతా తమ మహత్తే అని ప్రగల్భాలు పలికి, రోగుల డబ్బు కాజేస్తూంటారు!"

దానిమీద విశ్వావసువు వైద్యుల నీవిధంగా సమర్థించాడు.

"మిత్రమా! ప్రపంచంలో అందరికీ నిత్యము ఉపకరించే భిషగ్వరుల నీవిధంగా దూషించడం న్యాయం కాదయ్యా!

శిరోవేదనతో తలపగిలి పోతూంటుంది. మాట పడిపోతుంది. జ్వరం వచ్చి వేస్తుంది సరకాదులూ కుంగిపోతాయి కౌవలసినవాళ్లంతా ఇక లాభం లేదనుకొని బుడిబుడి దీర్థాలు తీస్తూంటారు. ఇటువంటి విపత్తులో వైద్యులకంటె ధైర్యం చెప్పగలవారెవరున్నారు?

ఈ వైద్యులు వైద్యశాస్త్రం అంత ఘట్టిగా చదివి ఉండకపోవచ్చును అయితే మంచి చెడ్డలు తెలిసిన వాళ్లంతా పేరు ప్రఖ్యాతులున్నవారినే తమ ఇళ్ళకు పిలుస్తారుగాని చేతావాతాగాని వాళ్ళని పిలిపించరుగదా! ఇందువల్ల వైద్యులను నిందించడం కేవలం అన్యాయం!

అయితే ఈ విషయంలో ఈ కవి సుభాషితం నిత్యము మనవం చేసుకుంటూండడం మంచిది —"ఏరుదాటగానే తెప్పతీగల వెడతారు. యజ్ఞం అయిపోగానే యాజ్ఞకం చేయించిన వారిని మరిచిపోతారు. యుద్ధవిజేతలు గాయాలతో మూలుగుతున్న భటులను విస్మరిస్తారు యావనం హరించుకుపోయినతరవాత, వృద్ధవేశ్యగతి ఇంతే! ఊరు దాటుకున్న తరవాత నవారీ బోయీల సంగతి ఎవరికి కావాలి? దబ్బివ్వవలిసి వస్తుందిగనక, రోగం వయసైన రోగి వైద్యుని చేరత్తితే నుండి పడతాడు!"

జ్యౌతిషిక వర్ణన

తరవాత విమానం మరికొంతదూరం వెళ్లగానే కృతానుడు జ్యోతిశ్శాస్త్రజ్ఞులను చూచి వారి నీవిధంగా దుయ్యబట్టాడు

"ఈ జ్యోతిశ్శాస్త్రం ఉందే! ఇది ఒక మహాసముద్రం ఇందులో అన్నీ ప్రత్యేక సూత్రాలే పాడు న్యంగా అందరికీ సమన్వయింప కెయ్యడానికి వీలైన సిద్ధాంతం ఏదీ ఉండదు" అడుగడుక్కు అన్నీ సందేహాలే! జ్యోతిషకు లీమహాసముద్రంలో వాలుగైడు గుక్కిళ్ళు తాగుతారు. ఇక మనవంటి సర్వజ్ఞులు లేరని విర్రవీగుతూ, ఇంటింటికీ తిరుగుతూ, ఆయురారోగ్యైశ్వర్యాలను గురించి ఏవేవో ఫలితాలే కడుపు పెడుతారు. ధనికులను భ్రమపెట్టి మోసగిస్తారు!

ఇంకొక విషయం

ఈదైవజ్ఞాధము లున్నారే! వీళ్ళు జాతకచక్రం తయారుచేసి ఫలితాలు వ్రాస్తారు. అని వ్రాసినట్టుగా జరిగాయా! అదంతా తమ ఘనతే అన్నట్టుమాట్లాడతారు. ఒక వేళ జరకపోతే లగ్నం తప్పని దాటుకుపోతారు. ఇన్నేళ్లు ధనం అపహరించేమార్గం!

అదీగాక, పూర్వ జన్మలో చేసుకున్న కర్మవశాత్తు, మనిషికి కష్టసుఖాలు వస్తూంటాయి గదా! అవ్వన్నీ త

విదేశాలలో చేనేత వస్త్ర విక్రయావకాశాలు

భారత దేశంలో తమ కాలాలైన తయారైన వస్త్రములు ప్రాచీన కాలము నుండి ప్రఖ్యాతి గాంచినవి. చరిత్ర ప్రసిద్ధులైన థర్డ్ మ్యాక్ లిస్టు, రవ్వలాలు, కలంకారీలు మున్నగువాటి మూటలుంచి, మన పర్షియాలు (మన రాను హ్యాండ్ బర్ చీఫ్స్) లుంగీలు, మస్లిన్లు, బుడ్డ్యాన్లీలు (ఆసియాలు) బహుకాలమునుండి మన చుట్టు ప్రక్కల మన్న బర్మా, సయాం, ఇండోచైనా, మలయా, ఇండోనేషియా, సీలోన్, ఏడెన్ అరేబియా, పర్షియా, ఆఫ్రికా, ఇప్పటి రూపు, పశ్చిమ పాకిస్థాన్ దేశాలకు విస్తారంగా, ఎగుమతి అవుతూ వుండేవి. యీ నాటికి కూడా యీ దేశాలు కొంతకు కొంత పైన దేశాలకు ఎగుమతి అవుతూనే వున్నవి.

విదేశాలలో మనకుగల యింత గొప్ప వ్యాపారము ఎందుకు చెబుతున్నదీ, ఏవిధంగా చెబుతున్నదీ వీటిని పూర్వ పద్ధతిలోనికి తీసుకువచ్చడం ఎలా సాధ్యమవుతుంది. మన వ్యాపారం పడిపోవడానికి గల కారణం ప్రపంచ యుద్ధాలే కాబట్టి యుద్ధాలు ఎలా ప్రయోజనకరంగా వుండేవో చూడగా, వున్న వ్యాపార కాలు కూడా యుద్ధావసరాలకు దారితీయడంవల్ల క్షీణంగా ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు చెబుతుంటవి. మన చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారము కూడా యుద్ధసమయాల్లో యలాగే చెబుతున్నది అంతేగాక మన ఆంగ్లేయ పాలకులు తమ ఆర్థిక సూలు పరిశ్రమలకు ఆదరణ కలిగించడంవల్ల మన ఎగుమతి వ్యాపారం క్షీణించి పోయినది. వర్తకం, ఇండోనేషియా, దేశాలు మనచేత లంగీల దిగుమతి కూడా తగ్గిపోయినవి. అందువల్ల చేనేత పరిశ్రమకు ఉపయోగకరమే కాలంగా లేదు. మొదటి యుద్ధ కాలంలో యీ అవకాశాన్ని ఉపయోగించుకొని, అప్పటి యుద్ధములో పాల్గొన్న జపాన్ దేశము మన చేనేత వస్త్రాల ఎగుమతి అయ్యే దేశాలకు చౌకబట్టలు ఉత్పత్తి చేసి, అధిక లాభాలు సంపాదించి, ఆ తరువాత యుద్ధములో పాల్గొన్న దేశాలు తమ పరిశ్రమలు తిరిగి ప్రారంభించి, తమ పాత వ్యాపారాలు తిరిగి సాగించి, మన వస్త్రాలు ఎగుమతి అయ్యే దేశాలకు చౌకబట్టలు ఉత్పత్తి చేసి, మన వ్యాపారాన్ని తగ్గించి వేయడం జరిగింది. ఇప్పటికైనా మన చేనేత వస్త్రాలు విదేశాలకు ఎగుమతి అయ్యే దేశాలలో మన వస్త్రాలు ఎగుమతి అయ్యే దేశాలలో ముఖ్యమైనవి: లుంగీలు, రుమాల్లు, పర్పేటూరులు, చీరలు, స్త్రీల దుస్తులు, పురుషులు ధరించే ఇతరరకాలు, కంగరంగుల దుప్పట్లు, తెరలు, టేబుల్ గుడ్డలు, అంపశాలాలు, తివాచీలు మున్నగునవి. ఇప్పటికైనా మన చేనేత వస్త్రాల విదేశాలకు ఎగుమతి అయ్యే దేశాలకు అరకట్టడం లేదా వాటికైన తగుమతి సుంకాలు పెంచుగా విధించడం జరిగినది. ఈ ఆర్థికజ్ఞానాలతో కూడా పాకిస్థాన్, బర్మా, ఇండోనేషియా దేశాలు మన చేనేత లుంగీల దిగుమతి తగ్గించి వేయడంవల్ల వస్త్రములపోటీ తగ్గి పోయినది. అందువల్ల మన చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారము కూడా యుద్ధసమయాల్లో యలాగే జెబ్బ తిన్నది అంతేగాక మన జిల్లాలకు కొలనిన సూలు బట్టల ధరలు తగ్గి పోయినవి. అందువల్ల చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన బట్టలు, రుమాల్లు, పర్పేటూరులు, చీరలు, స్త్రీల దుస్తులు, పురుషులు ధరించే ఇతరరకాలు, కంగరంగుల దుప్పట్లు, తెరలు, టేబుల్ గుడ్డలు, అంపశాలాలు, తివాచీలు మున్నగునవి. ఇప్పటికైనా మన చేనేత వస్త్రాలు తయారు చేసిన బట్టలు, అది పరకు మన చేనేత వస్త్రములకు ఎక్కువగా దిగుమతి చేసుకొను దేశాలు ఎగుమతి అయ్యే దేశాలు ఇప్పటి నుండి మన చేనేత వస్త్రాలు ఎక్కువగా దిగుమతి చేసుకొను దేశాలు మన వస్త్రాలు ఎగుమతి అయ్యే దేశాలు మన చేనేత

రష్యా అణు విజ్�ాన సహాయం

పేజీ 2 వ కాలం తరువాయి

యుగంలో దేశాలు పరస్పరం ఎట్లా ఆధారపడి ఉన్నాయో స్పష్టంగా బోధపడుతుంది. ఈ పరస్పర ఆధారాలు శాంతియుత సహజీవనం, అభివృద్ధి, అభ్యుదయాలకు ఎంతగా దోహదం చేస్తాయో అర్థమవుతుంది. ఈ విధమైన పరస్పర ఆధారాలు ఇతర రంగాలలో కూడా ఏర్పడి, పరస్పర సాన్నిహిత్యం పెరగడానికి కృషి చేయాలి. ఇదే భారతదేశం లక్ష్యం. వ్యక్తుల మధ్య, జాతుల మధ్య, ప్రజల మధ్య ఎక్కువ సన్నిహిత సంబంధాలు ఏర్పడితే, ఆ మేరకు యుద్ధ ప్రమాదం తగ్గుతుంది. ఈ విధమైన సంబంధాలు ఏర్పడడానికి ఇరు దేశాల ప్రజలు ఎంతగా కృషి చేయగలరో అంతగా చేయాలి. ఇరు దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక సంబంధాలు పెరగడానికి

యర్రగుంట్లపాఠశాలభవనానికి స్థానికుల విరాళం

గవర్నర్ శ్రీత్రివేది ప్రశంస

కడప, నవంబరు 17: సంపన్నత అనేది ఒకరికి నిలవవున్న డబ్బు మొత్తాన్నిబట్టి కాక, దానితో జరిపించే పత్కార్యాలను బట్టి గణించాలనీ, డబ్బు ఎక్కువ వస్తున్న కొద్దీ దానిని పత్కార్యాలకు ఎక్కువగా వినియోగించాలనీ గవర్నరు శ్రీ సి. ఎం. త్రివేది అన్నారు.

గవర్నరు నేడు యర్రగుంట్లలో హైస్కూలు భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆసందర్భంలో ఆభవనానికి పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీ పేర్లి నాగిరెడ్డి 12½ ఎకరముల స్థలమూ, 14 వేలు నైతికమూ దానం చేసినందుకు ఆయన త్యాగాన్ని గవర్నరు ప్రశంసించారు ఈ విధంగా శ్రీ నాగిరెడ్డి యితరులకు ఆదర్శ ప్రాయులైనారని కూడా గవర్నరు అన్నారు. ఈ భవనానికి ప్రభుత్వమివ్వగలిగిన 10 వేలు ఇచ్చివేసిందనీ, ఇక దీనిని స్తరణకు విరాళాలు వసూలు చేయవలసిందేనని, కలవారు అవిరళంగా విరాళాలు యివ్వాలనీ వారు అన్నారు. ప్రజలూ ప్రభుత్వమూ కలసిమెలసి కృషిచేస్తేనే అభివృద్ధిపనులు కొనసాగగలవన్నారు.

బావిలోనీళ్లు తోడుకొనండి

గ్రామానికి నీటిసరఫరా ఏర్పాట్లు చేయించాలని పంచాయతీబోర్డు స్వాగతపత్రంలో కోరబడినదానిని గురించి మాట్లాడుతూ దీనికి లక్షరూపాయలు అంచనా వేశారుగాని, వాస్తవానికి అది చాలా ఎక్కువకావచ్చుననీ అయినా అయేఖర్చులో సగాన్ని పంచాయతీ భరించగలదనే నమ్మకం తమకులేదనీ, మిగతాసగాన్ని ఇవ్వగలస్థితిలో ప్రభుత్వం లేదనీ కనక దీనినిగురించి పరిశీలనే జరగకపోవచ్చుననీ గవర్నరు అన్నారు. కాకపోతే కేంద్రప్రభుత్వం అధ్వర్యాన ఇక్కడ మొత్తం మీద అమలు జరపబడుతున్న నీటిసరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమం క్రింద ఈ జిల్లావంటి వచ్చినప్పుడు యీ గ్రామం విషయం ఆలోచించవచ్చునన్నారు ఈలోగా, ఇక్కడ నూతులలో మంచినీళ్లే దొరుకుతాయి కనుక అవే తోడుకుతూండవలసిందనీ, ఈ విషయంలో మిగతా పల్లెలలోనివారికంటే ఈ గ్రామస్థులు అదృష్టవంతులనే అనాలనీకూడా గవర్నరు అన్నారు.

గవర్నరు పైడుకూరు నుంచి ఇక్కడికి వచ్చారు దారిలో ప్రతిగ్రామం దగ్గరా స్వాగత తోరణాలు అమర్చబడినాయి వేలాది ప్రజలు దారికిరువైపులా నిలబడి గవర్నరుకు జేజేలు కొట్టారు

మైదుకూరుకు రాక

మైదుకూరులో గవర్నరు బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు. పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ బి. కె. సుబ్బారెడ్డి, పాఠశాల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. పి. రంగారెడ్డి గవర్నరుకు స్వాగతమిచ్చి పూదండలు వేశారు. పంచాయతీబోర్డుతరఫున స్వాగతపత్రం సమర్పింపబడింది.

ఒక్క కోరికే ఉన్నది!

గవర్నరు స్వాగతపత్రంలో ఒకే ఒక కోరిక వున్నందుకు సంతోషం వెల్లడించి, దానిని కోరికల జాబితాగా తయారు చేయనందుకు అభినందించారు. పాఠశాల భవన నిర్మాణానికి ప్రజలు 10 వేల రూపాయలు వసూలు చేసినందుకు ప్రశంసించారు. ఆ కోరిక కూడా హైస్కూలును గురించి కావటాన్ని మెచ్చుకొని, అయినా ఇప్పుడు దానిని గురించి ఏమీ చెప్పలేము నీ, రెండవ ప్రణాళిక క్రింద ఏర్పాటు చేయదలచిన 20 హైస్కూళ్ళలో ఇది చేరితే చేరవచ్చుననీ, ఏమైనా, తమకు పీలయిన సహాయం చేస్తామనీ అన్నారు.

కలిసికట్టుగా ఉండండి

పంచాయతీబోర్డువారు కలిసికట్టుగా పనిచేస్తున్నారో, లేదో తెలియదనీ, చేస్తూవుంటే సంతోషమనీ, కలిసికట్టుతనం లేకపోతే పరిపాలన సరిగ్గాసాగదనీ రాష్ట్రపరిపాలనకు పంచాయతీ పరిపాలన లర్థీదుకేంద్రం వంటిదనీ అన్నారు.

జమ్మలమడుగు పాఠశాల భవనం

పైగుడూరునుంచి గవర్నరు జమ్మలమడుగు వెళ్ళి అక్కడి హైస్కూలులో కొత్తగా కట్టినభాగానికి ప్రారంభోత్సవం చేశారు. జాతీయ విస్తరణ పథకంక్రింద లభించిన నూతనిచ్చారు. పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. నారాయణరావు, హైస్కూలు సంఘం అధ్యక్షుడు శ్రీ టి. నరసారెడ్డి గవర్నరుకు పూలమాలలువేసి స్వాగతమిచ్చారు

స్వాగతపత్రంలో చాలా కోరికలు వ్రాయటంచూసి గవర్నరు 'మీ కోరికలు చాలావున్నట్లున్నాయే'నన్నారు. ఏదీ కోరినా ఈ ప్రాంతం అంతటికీ ఉపయోగపడేదిగా వుండాలని అంటూ, వచ్చే ఏప్రిల్‌లోగా ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి లభించగలదన్నారు.

ఋణాలుఎలాతీరుస్తారు?

[illegible] ఋణం కావాలన్నదానికి [illegible] మాట్లాడుతూ ఋణాలు యి[illegible] కొన్ని పరతులున్నవనీ, తీ[illegible] ఋణాన్ని ఎట్లా చెల్లువేస్తారో కూడా తెలపాలనీ, గ్రామంలో ఇళ్లిపన్ను ఎక్కువచేయటం ఇష్టంలేని వారు ప్రభుత్వం ఋణం ఎట్లా ఇస్తుందనుకొంటున్నారనీ గవర్నరు అన్నారు.

ముద్దనూరులో

అక్కడినుంచి గవర్నరు ముద్దనూరు వెళ్లారు.

పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. కృష్ణారెడ్డి, హైస్కూలు సంఘం అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరెడ్డి ప్రభృతులు గవర్నరుకు పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు. తర్వాత గవర్నరు బోర్డు హైస్కూలు భవనానికీ, బాలల ఉద్యానవనానికీ, క్లబ్బుకూ ప్రారంభోత్సవాలు చేశారు. పంచాయతీబోర్డువారు కోరిన కోరికలను తీర్చటానికి సాధ్యమైనంతవరకూ ప్రయత్నిస్తామన్నారు. అక్కడనుంచి గవర్నరు యర్రగుంట్ల చేరారు.

అర్చకుల శిక్షణకు సదుపాయం

పరిశీలనసంఘ నియామకం

తిరుపతి, నవంబరు 18: అర్చకులకు శిక్షణ నివ్వడంలోనూ, సంస్కృతి భాషాభ్యాసాన్ని ప్రోత్సహించడంలోనూ దేవాలయ సంస్థలేవిధంగా తోడ్పడగలవో పరిశీలించడానికి ఆంధ్ర ప్రభుత్వం తొమ్మిది. మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది.

1955 మే 26, 27 తేదీలలో మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షతక్రింద జరిగిన హిందూ మతధర్మాదాయసంస్థలకు చెందిన అధికారులు పండితులు జరిపిన సభలో చర్చల ఫలితంగా ఈ పరిశీలనసంఘాన్ని ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

పరిశీలన సంఘం:- అధ్యక్షులు, శ్రీ పి. వి. రామానుజస్వామి (తిరుపతి).

సభ్యులు:- శ్రీ వేదాంతం జగన్నాథాచార్లు (గుంటూరు), శ్రీ ఆర్. పార్థసారథి అయ్యంగార్ (తిరుపతి) శ్రీ యస్. అప్పలాచార్యులు (సింహాచలం) శ్రీ యస్. టి. జి. వరదాచార్లు (మచిలీపట్నం) శ్రీ యస్. సుబ్రహ్మణ్య దీక్షితులు (పుంగనూరు) శ్రీ నాగలింగం వెంకటేశ్వరశాస్త్రి, శ్రీ అన్నపూర్ణయ్యశాస్త్రి (తెనాలి) ఆంధ్రలో సంస్కృత పాఠశాలల ఇన్‌స్పెక్టర్.

కులశేఖర నిద్దేశ్వర పీఠానికి చెందిన శ్రీ త్రివిక్రమ స్వామివారు, (తెనాలి జిల్లా) గాయత్రీ పీఠానికి చెందిన శ్రీ విద్యా శంకరభారతిస్వామివారు సలహాదార్లుగా నియమితులైనారు.

ఆరాధన పత్రికా సంపాదకులు శ్రీ వి. వెంకటకృష్ణయ్య కరెస్పాండెంటుగానూ, దేవాలయాల శాఖ డిప్యూటీ కమిషనరు ఎక్స్-అఫీషియో కార్యదర్శిగానూ నియమితులైనారు.

తిరుపతి పుష్కరణి త్వరలో మరమ్మతు

కొండమీద పారిశుద్ధ్యం

తిరుపతి, నవంబరు 17: ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ డిసెంబరు 22 వ తేదీన ఇక్కడికి రానున్నారు. అప్పుడు వారికి పౌరసమ్మానం చేయటానికి పురపాలక సంఘం తీర్మానించారు.

తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల సంఘం ఇటీవల శ్రీ బి. సోమయ్య అధ్యక్షతను సమావేశమై కొండమీది పుష్కరిణిని, రాష్ట్రప్రభుత్వ ప్రధాన ఇంజనీరు సూచించిన ప్రకారం బాగు చేయించటానికి పథకాలూ, అంచనాలూ తయారుచేసేందుకు కావలసిన మొత్తాన్ని మంజూరు చేసింది.

లక్షా యాభైవేలుగువేల రూపాయలు పెట్టి పడిపోత యంత్రాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్రప్రభుత్వ ప్రధాన ఇంజనీరు సూచించి వున్నారు.

కొండమీద మురుగు కాలవలు తవ్వటానికి రాష్ట్రప్రభుత్వం 462 వేల రూపాయల పథకాన్ని మంజూరు చేసింది. ఈ పనిని గానన్ డాంకర్లీ కంపెనీకి అప్పగించింది.

చిత్తూరుజిల్లా రాజకీయ బాధితులకు భూములు

తిరుత్తణి, నవంబరు 18: చిత్తూరుజిల్లాలో రాజకీయబాధితులుగా పరిగణింపబడిన వారిలో ఈక్రిందివారికి తిరుత్తిని తాలూకా గ్రామాలలో భూములను ఉచితముగా ఇప్పిస్తూ జిల్లా కలెక్టరు ఉత్తరువులు మంజూరుచేశారు.

శ్రీయుతులు ఎం. కుప్పస్వామి మొదలి, కె. ఆర్. కుమారస్వామిచెట్టి, కె ఆర్. సుబ్బారాయుడు, ఎం. దొరకన్ను, ఎం. సుబ్రహ్మణ్యంరాజు, కె. వరదాచారి, ఎం. జయరామ చెట్టి, బి. కె. పార్థసారథినాయుడు, బి. వెంకటాద్రి నాయుడు, బి. వి. నారాయణస్వామి నాయుడు, ఎ. హాలునాయుడు, వి. సుబ్బానాయుడు, పి. సంజీవిరాజు, ఎ. సుబ్బారావుగారలు.



భారతదేశంలో భారీ విద్యుత్పరికరాలు చేసే కార్ఖానాను నిర్మింపజేయడానికి భారతప్రభుత్వపు ఉత్పత్తిశాఖ, బ్రిటిష్ అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో నవంబరు 17 నాడు ఒప్పందం కుదుర్చుకున్నది. ఇందులో ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ కె. సి. రెడ్డి, కుడివైపున బ్రిటిష్‌కంపెనీ ప్రతినిధి శ్రీ యఫ్. కె. ఇ. టియర్లీ, ఎడమవైపున బ్రిటిష్ హైకమీషనర్ శ్రీ మాల్కం మెక్డోనాల్డు, ఆ తర్వాత ఉత్పత్తిశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర, ఉన్నారు.

శాసనాలు అస్త్రాలు విశ్వశాంతి సాధించవు

ధర్మాలను మాట్లాడేవారు వాటిని అనుష్ఠించరేమని భావే ప్రశ్న

'భూదాన ఉద్యమమే ప్రపంచానికి మోక్షం'

రాజమండ్రి, నవంబరు 17: "భూమి సమస్య ప్రపంచంలో అన్నిదేశాలకు ఉన్న సమస్య. దీనిని, శాంతియుతంగా, ప్రేమమార్గంలో పరిష్కరించి మనం, సర్వ ప్రపంచానికి మార్గదర్శకులం కావాలి" అని ఆచార్య వినోబాభావే, మొన్న సాయంత్రం పురపాలకసంఘ ఉన్నతి పాఠశాల ఆవరణలో జరిగిన ప్రార్థన సమావేశంలో ఉద్బోధించారు.

భూమి సమస్యను శాంతియుతంగా పరిష్కరించగల దక్షత మనకు ఉన్నదని, విజ్ఞానము, ఆధ్యాత్మికత సమన్వయమే, మనకు ఆశక్తిని ప్రసాదించినదని భావే అన్నారు.

భూదానాలు

ప్రార్థన సమావేశంలో - 125 యకరాల 33 సెంట్లు మెరకభూమి, 0-30 సెంట్లు డెల్టాభూమి దాన పత్రాలు ద్వారా వినోబాజీకి లభించినది. ఇందులో 55 ఎకరాలు భద్రాచలం తాలూకాలో సేకరించినది. అందులో శ్రీమతి వందివాడి రంగనాయకమ్మ 28 ఎకరాలూ - శ్రీ బచ్చు వెంకటరామలక్ష్మి నరసింహం 20 ఎకరాలూ, శ్రీ కోటగిరి కొండలరావు (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు) 5 ఎకరాలూ, శ్రీ సోమరాజు పురుషోత్తమదాసు 5 ఎకరాలూ, రిటైర్డు తహశీల్దారు శ్రీ మాదిరెడ్డి గణపతిరావునాయుడు 2 ఎకరాలు యిచ్చారు.

డాక్టర్లు ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ కె. యల్. నరసింహారావు, శ్రీ పసగడ సుబ్బారావు పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సలుమూరి పోతరాజు సంపత్ దానపత్రాలు వ్రాసి సమర్పించారు.

ఆయుధాలు చేసేవారే వాటికి జోగులవుతారు

వినోబాజీ తమ ప్రార్థనానంతర బహిరంగ సభలో ఇలా అన్నారు.

"రాజ్య సంస్థలు నాశనమయాయి. రాజకీయాలు ఆత్మహత్యల పాలవుతున్నాయి. రాజకీయ ఆత్మహత్యల కోసం సృష్టించిన మహాయుధం ఉదజని బాంబు, ఈ బాంబు సృష్టి అందరకూ తెలిసినదన్న తర్వాత, అగ్ర రాజ్య ప్రతినిధులు నలుగురూ ఒకచోట సమావేశమై యీ మారణాయుధాల ఉత్పత్తి తగ్గించాలనే ఆలోచనకు తూర్పునారు. యింత ప్రేమ వారి మధ్యకు ఎక్కడ నుంచి వచ్చింది. ఎవరైతే ఆయుధాన్ని ధరిస్తారో వారినే ఆ ఆయుధం శిక్షిస్తుంది."

ధర్మంతో అధర్మం

"సమాజంలోని సమస్యలు తేల్చటానికి ఆయుధధారణ మంచిది కాదన్నారు. వేదాంతం మంచిదంటారు కాని ప్రపంచ వ్యవహారాలలో వేదాంతం పనికి రాదంటారు. వేదాంతానికి వేదాంతమే మోసానికి మోసమే అనుకుంటారు. బాబాగారు దానమిస్తారు. కూలీకి డబ్బుయివ్వడం దగ్గర వేళ్ళు పెడ్తారు. వ్యవహారం ఒక మాదిరి, ధర్మం మరొక మాదిరి; అని అనుకుంటూవుంటారు. ధర్మం అనుసించటం అనేచరికి లోభం కలిపి వ్యవహరిస్తున్నాము. అదే విధంగా వ్యక్తి జీవన్నత్యానికి బైబిలు, సామ్రాజ్య జీవన్నత్యానికి ఆయుధాలు. కాని యీ పోటీలో ఒకరికొకరు మించి తుదకు ప్రేమ కావాలంటున్నారు. ప్రేమలోకూడా లెక్కలుకట్టి సమ ఉజ్జీలకు చేరాలాడుతున్నారు. కాని ప్రేమ లెక్కకట్ట తగ్గదికాదు. ఇటువంటి ప్రేమ సాగదు.

ప్రేమ అంటూనే అస్త్రాలు చేస్తున్నారు

"ప్రేమ ఎలా పుడుతుందని ఉపాయం ఆలోచిస్తున్నారు. ఆశక్తి మన దేశంలోవున్నది. వారి దేశంలో కేవలం విజ్ఞానంఫల్ల అస్త్రశక్తి కలిగింది కాని ఆత్మజ్ఞానం తక్కువయింది. యీరెంటి సమన్వయం యీతిరుణంలో కావాలి. అలాటి సమన్వయం మనదేశములో ఉన్నది. ఆ ఉపాయం మనచేతులలో వున్నది. శాంతి ప్రేమ మనము ఆచరణతో చూపవలసి ఉన్నది. శాంతి వారులు "యజాతిధవు" వారులైనారు. క్రాంతికారులు శస్త్ర అస్త్ర వారులయారు. యీరెండు ఒకచోట వుండటం కుదరదని మనం చెప్పవలసియున్నది. ఈసమస్యను మనం పరిష్కరిస్తే ప్రపంచానికి దారిచూపిన వారమవుతాము"

అది భూమి సమస్య

అదిభూమిసమస్య. ఏపరిస్థితిలోనైనా భూమిని పంచవలసినదే ప్రేమతో జరుగకపోతే బలవంతంగా జరుగుతుంది. కాని ప్రేమతో పరిష్కరించాలని మేము ప్రయత్నిస్తున్నాము. అందుచేత పాశ్చాత్యులు చాలామంది మా భూదానయజ్ఞ విధానాన్ని చూడటానికి వచ్చి, మాతో సంప్రదించి తెలుసుకుంటున్నారు. నిన్ననే యిద్దరు ఇంగ్లండునుంచి వచ్చి యీరోజు వెళ్ళిపోయారు.

ఇదే విశ్వశాంతి

"భూదానం యివ్వటం అంటే విశ్వశాంతికి వోటిస్తున్నారని మేము చెప్పాము. మా బరిస్సా పర్యటనలో కమ్యూనిస్టులు శాంతి సంతకానికి వచ్చారు. భూసమస్య శాంతియుతంగా పరిష్కరించటంవలన విశ్వశాంతికి దోహదం చేసినవారమవుతామని నేను వారితో చెప్పాను. మనదేశంలో భూమి గల పట్టాదార్లు 3 కోట్లున్నారు. వీరందరివద్ద 3 కోట్ల భూదాన పత్రాలు సంపాదించటంలో వారిని కూడా కృషి చేయమని కోరాను. ఈవిధంగా మన దేశంలో స్థిరమైన శాంతి నెలకొల్పిన తర్వాత విశ్వశాంతికి అదే మార్గమని నేను కృషి చేస్తానని వారికి చెప్పాను. నెహ్రూ కోరే సోషలిస్టు సమాజం నిర్మాణము కాని, కమ్యూనిజముగాని విశ్వశాంతి లేకుండా నిలువవు."

శాసనాలు పనిచేయవు

"ప్రభుత్వము చటము చేయకూడదా అని ప్రశ్నిస్తున్నారు కొందరు. శాసనాల ద్వారా ప్రభుత్వము వలన భూమి సక్రమ పంపిణీ విధానము జరుగదు. అది ప్రేమవలన మాత్రమే సాధ్యమవుతుంది. ఈ విశ్వశాంతి దాహతీర్థ సేకరణలో సహకరించండి."

ఉపన్యాస ప్రారంభములో మన వేదాలూ, సంస్కృతభాష, అందలి ఆధ్యాత్మిక తత్వము, దేశ పరిపాలనా వ్యవస్థలో కలుగుతూ వచ్చిన మార్పుల వల్ల వచ్చిన సంఘర్షణలు, తత్ఫలితముగా మనకు కలిగిన లాభనష్టములు, బ్రిటిషువారు మనలను పరిపాలించుటవలన ఆ కాలములో మనకు కలిగిన మంచీచెడూ వీటన్నిటి గురించి శ్రీ వినోబాజీ విపులముగా పరిశీలించారు.

జీవితపరమార్థం భోగం కాదు

ఆత్రేయపురం, నవంబరు 16: "మానవ జన్మ ఏదో ఒక కార్యసిద్ధికై యివ్వబడిన అవతారం. ఇది భోగాలనుభవించుటకు కాదు. దీనిలో పురుషార్థముందని గుర్తించాలి, తనలోని సజ్జనత్వాన్ని వికసింపచేసికొన్న పరమేశ్వరునితో సమానులవగలరు. దుర్జనత్వాన్ని పెంపొందించుకున్న పశువులకన్న అదమస్థితి పొందగలరు." అని నేటి ప్రార్థనానంతర సమావేశంలో వినోబాజీ ప్రబోధించారు.

తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ వినోబాజీ జంతువులు తమ పాపపుణ్యాలకు తాము కర్తలుకాలేవు, మానవుడు బుద్ధిపూర్వకంగా తన సుఖదుఃఖాలకు కర్తఅవుతున్నాడని అన్నారు. మానవుడు తానుకోరిన దుర్జనుడూ కాగలడూ, సజ్జనుడూ కాగలడు ఇది మానవునిలోని విశిష్టత అని తెల్పారు.

ఉత్కృష్టమైన యీ మానవజీవితంలో ప్రతి యింద్రియాన్ని సద్వినియోగం చేయుటలోనే పురుషార్థం యిమిడివుంది. మన బుద్ధిని ప్రపంచ వైభవాన్ని పెంపొందించుటలోను "నేను" అనేది యీ శరీరానికి భిన్నమైనదని అర్థం చేసుకొనుటలోను, విజ్ఞాన సముపార్జనలోను ఉపయోగించాలి. లేనిపోయిన మానవజన్మ పశుజన్మఅవుతుం" దని వినోబాజీఅన్నారు.

సంపత్తి దేవుడిచ్చిన పరీక్షాపత్రం

పరమేశ్వరుడు మనకు సంపత్తి, శక్తి బుద్ధి యిచ్చినాడంటే, మనకు పరీక్షాపత్రా లిచ్చాడని అర్థం అని, వానిని సద్వినియోగం చేయగల్గిన, పరీక్షలో ఉత్తీర్ణులం కాగలమనీ అన్నారు. ధనవంతు డైనంతమాత్రాన అదృష్టవంతుడనబడలేడనీ, దానిని సక్రమమార్గంలో ఉపయోగించి, పరమేశ్వరుని పరీక్షలో ఉత్తీర్ణుడయినవాడే, అదృష్టవంతుడనబడతాడనీ విశదపరచారు.

"శ్రీమంతులను భాగ్యవంతులనే ఆచారం తెలుగులోవుంది. కాని వారు పరీక్షలో కూర్చొన్న విద్యార్థులని గ్రహించండి. వారు తమ పరీక్షలో కృతార్థులు కాబడినవాడే, భాగ్యవంతులనబడగలరు. ఇది పరమేశ్వరుడు శ్రీమంతులకిచ్చిన పరీక్ష. పేదవారికికూడా మరొకవిధమైన పరీక్షివుంది. వారి సత్ప్రవర్తన వారికి విజయాన్ని యివ్వగలదు. అసత్యం, త్రాగుడు, మొదలైన దుర్గుణాలలో తమ జీవితాలను గడిపిన పరమేశ్వరుని పరీక్షలో కృతార్థులు కాలేరు. భగవంతుని సేవలో జీవిత సాఫల్యతనుపొంది, పరమేశ్వర సాన్నిధ్యము పొందగలడు."

ఇచ్చటివారు భూమివిలువ పెరిగిందని చెప్పట చాలవిచిత్రంగా వుంది. జీవిత విలువమాత్రం పెరగలేదని అది పరమేశ్వరుని పరీక్షలో వుత్తీర్ణుడైనవాడే పెరగగలదని గ్రహించాలనీ వినోబాజీ కోరారు.

ఇప్పటివరకు యీజిల్లాలో మొత్తం లభించిన భూదానం 1431 ఎకరాల 48 సెంట్లు. 21 సంవత్తిదాన పత్రాలు. ఈరోజిచ్చట లభించిన భూదానం 6 ఎకరాల 1 సెంటు.

"భూదానోద్యమానికి సహాయ పడండి"

రాజమండ్రి, నవంబరు 14: స్థానిక ప్రజాసోషలిస్టు పార్టీ యాజమాన్యమున నిన్న సాయంత్రం శ్రద్ధానంద ఘాటులో శ్రీ సుర్రాల సత్యేంద్ర కృష్ణ అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ కాతె జనార్దనరావు భూదానమనేదేమో కనికరించి దయదలచి యిచ్చే సాధారణ దానములవంటిది గాదనీ, శాసనాలవల్లగాని దౌర్జన్య విప్లవం ద్వారాగాని భూసంస్కరణలు జరిగితే కలిగే ప్రమాదమునుంచి, ప్రజలను రక్షించటానికి స్వీయ కర్తృత్వంతో భూసంస్కరణల సాధించాలని తలపెట్టిన మహాదాద్యమ మిభూదానమనూ మహాపురుషుడు వినోబాజీ, భారతి నాయకోత్తముడు జయప్రకాశ్ యీఉద్యమానికి నాయకత్వం వహించటంలో గల ప్రత్యేకత గ్రహించాలి అని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. వి. వెంకటరావు వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ.వి)

కనిగిరి పంచాయతీకి ముగ్గురు సభ్యుల ఎన్నిక

కనిగిరి, నవంబరు 18: పంచాయతీ బోర్డుకు 1,4,7 వార్డులనుండి జరిగిన ఉపఎన్నికల్లో 1 వ వార్డుకు శ్రీ అక్కిదాసరిబాల ఓబయ్య (హరిజన స్థానం) 4 వ వార్డుకు జనాబ్ షేక్ సిలార్ సాహెబ్. 7 వ వార్డుకు జనాబ్ షేక్ మస్తాన్ సాహెబ్‌గార్లు, పోటీ లేకుండ ఎన్నికైనారు.

పొగాకుపై అదనపు పన్ను

తూర్పు గోదావరి రైతుల వర్తకులవిజ్ఞప్తి

రాజమండ్రి, నవంబరు 17:—

"ప్రస్తుతపు ఆర్థికమాంద్యం వల్ల, అసలే ధర గిట్టుబాటు గాకుండా ఉన్న సమయంలో, ఉన్న పన్నులే గుర్భరంగా ఉంటూ ఉండగా, పొగాకుపై అదనంగా కొత్త పన్నులు వేయడం తగదు. పొగాకుపై ప్రభుత్వం తలపెట్టిన అమ్మకం పన్ను విధించినచో రైతులకు, వర్తకులకు తీరనినష్టం తప్పదు" అని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ, నిన్న ఇక్కడ జరిగిన తూర్పు గోదావరి జిల్లా పొగాకు రైతుల, వర్తకుల మహాసభలో తీర్మానించారు.

ఈసందర్భంలో సకల విషయాలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే నిమిత్తం యీక్రిందివారితో ఒక ప్రతినిధి వర్గమును నియమించారు.

శ్రీయుతులు కొండ్రు వీరన్న, బులుసు గంగారాయుడు, పోలిన వెంకట్రావు, పెండ్యాల సత్యం, కొవ్వూరి నాగిరెడ్డి, పల్లికలతాతబ్బాయి, శ్రీమతి నీరుకొండ వెంకటరత్నమ్మ (శాసన సభ్యురాలు) బత్తిన సుబ్బారావు, (శాసన సభ్యుడు) ఎం. వీర్రాజు కోటగిరి కొండలరాజు, కొసరాజు నరహరి శ్రీ బదిరెడ్డి లచ్చన్న దొర, మన్యం రామారావు, పెందుర్తి రామన్న, కిలపర్తి రామదాసు, ముద్రగడ భీమరాజు కాకరాల కామేశ్వరరావు, పల్లి నరసింహారావు, కరటూరి సుబ్బారావు, దూడా వీరాస్వామి రెడ్డిగార్లు.

పొగాకుపై యిప్పటున్న పన్నులు తొలగించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, యీ దిగువ తీర్మానాలను కూడా సభవారు ఆమోదించారు.

"తక్కువరకము పొగాకు కాల్చి, తేపరకములకు అసలే ధరరాక రైతులు బాధపడుతున్నారు గాన ప్రభుత్వము వీటిపైవున్న పన్నును తగ్గించాలి."

"చుట్టల తయారుపై ఎక్సయిజు లేబుల్సు పన్నును, అమ్మకము పన్నును తగ్గించాలి."

"పొగాకు బేరనుల వుపయోగము కొరకు కావలసిన పుల్లను సరాసరి పొగాకు రైతులకే సప్లయిచేసే పర్మిటు విధానమును, ఏజన్సీ రైతులకు కలుగజేయాలి."

"రి డైయింగు ఫాక్టరీ నెలకొల్పాలి.

"నేలవాలి పొగాకు వర్తకులనుంచి మార్కెటింగు కమిటీవారు లైసెన్సు ఫీజు వసూలు రద్దుచేయాలి."

"నాటు పొగాకు తూకములో వచ్చే తరుగులకు పన్నును తీసివేయాలి."

అధ్యక్షులకు విందు

సభాధ్యక్షులు కొత్త రఘురామయ్య గారికి తూర్పుగోదావరి జిల్లా మార్కెటు కమిటీవారూ కేంద్ర ప్రభుత్వ పొగాకు పరిశోధనా కేంద్రం వారూ తేనీటి విందులిచ్చారు. రఘురామయ్య గారికి పరిశోధనా కేంద్రమునకుగాను నిర్మించబడుతూవున్న భవనములను డైరెక్టర్ భేట్ చూపించారు. (స్వ. వి.)

తిరుపతిలో ఆయుర్వేద ప్రచారక సభ

తిరుపతి, నవంబరు 16: దేవస్థానం సత్రం ఆవరణలో 10 వ తేదీన ఆయుర్వేద ప్రచారకసభ జాంబనర్ పరిశోధన సంస్థ సహాయ కార్యదర్శి పండిత రఘూత్తమ నూచార్యులుగారి అధ్యక్షతన జరిగింది.

డాక్టరు ఆదంట లక్ష్మీపతిగారు మాట్లాడుతూ ఆంధ్రలో ఆయుర్వేదాభివృద్ధికి నిధి ప్రోగు చేయవలసిన అవసరం వివరించారు. ఆంధ్రా ఆయుర్వేద వైద్యసంఘంలో ప్రధానకార్యదర్శి శ్రీకవిరాజు మోహన్ ఆయుర్వేద వైద్యులందరు సంఘంలో సభ్యులై నిర్మాణాత్మకమైన కార్యక్రమంలో పాల్గొనవలసిందని, కర్నూలులో జరుగనున్న అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెసు మహాసభలలో ఆంధ్రలో ఆయుర్వేదాభివృద్ధికి స్వప్నమైన కార్యక్రమము తీర్చిదిద్దబడుతుందని తెలియజేశారు.

సభలో శ్రీయుతులు దాసరి వెంకటసుబ్బయ్య, పురం వెంకటసుబ్బయ్య శ్రీనివాసాచార్యులు మొదలైన వారు మాట్లాడారు. అధ్యక్షులు ఆయుర్వేదములో పరిశోధన గురించి ప్రసంగిస్తూ శాస్త్రపరిజ్ఞానముతో పాటు, అనుభవము కూడా కావలెనని-అనుభవజ్ఞులు తమ పరిశోధనలు అందచేసి విభేదములు లేకుండా కలసి పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

సర్పాపురంలో స్టేట్ బ్యాంకు

నరసాపురం, నవంబరు 18: స్టేటు బ్యాంకు బ్రాంచి ఆఫీసు యిచ్చిట త్వరలో నెలకొల్పటకు సన్నాహాలు జరుగుతున్నవి. చిరకాలము నుండి 'పే ఆఫీసు' గనె పనిచేస్తూన్న బ్యాంకు బ్రాంచి ఆఫీసుగ మార్పుచెందటం ఎక్కువ ఉపయుక్తము కాగలదని స్థానిక వాణిజ్య సంఘాలవారు భావిస్తున్నారు.

విద్యార్థి విజ్ఞానసమితి ఉత్సవాల సమాప్తి

మదరాసు, నవంబరు 17: ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితివారు ఏర్పాటు చేసిన సంస్కృతి ఉత్సవాలు నిన్నటితో ముగిసినవి. శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు కడపటిదినము అధ్యక్షత వహిస్తూ విశాలాంధ్ర ఏర్పడుటపుడు ఉత్పన్నమయ్యే భాగ్యతల భారమును వహించుటకు ఆంధ్ర విద్యార్థులు సుశిక్షితులు కావలసి యుండునని అన్నారు. విద్యార్థులు తమ ప్రత్యేక అభిరుచులకు శాస్త్రాలలో పారంగతులు కావటానికి కృషిచేయడంతోపాటు తెలుగు వాఙ్మయములో విజ్ఞానము సంపాదించుటకు ప్రయత్నించేయడం అవసరమని చెప్పారు.

ఆంధ్రదేశంలో సంస్కృతము కు ప్రోత్సాహం యివ్వటానికి పాటుపడుతున్న ఉద్యమం మెచ్చదగినదనీ శ్రీ ఎల్లాభిరామారావు తమ అభిప్రాయం తెలియజేస్తూ అందుమూలాన తెలుగుభాషాభివృద్ధికి యేవిధమైన ప్రతిబంధకం కలుగనివిధంగా జాగ్రత్తవహించాలనిఅన్నారు.

శ్రీమతి ఏ. సి. కష్టరావు యీ ఉత్సవాల సందర్భమున జరిగిన పోటీలందు ఉత్తీర్ణులైనవారికి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ పి. కృష్ణమోహన్ కార్యదర్శికి ధన్యవాదాలు తెలియజేశారు.

కుమారి పల్లూరి శకుంతల సంగీతంతో సభ ముగిసినది.

వసంతోదయంలో ఉల్లాసం

మీకు నేడు, ప్రతిరోజు కూడా!

కాష్మీర్ బొకే టాల్కమ్ పౌడర్ మహిళాలోకాన్ని కలిగిస్తుంది! అతిమనోహరమైన దీనిని వెంటనిండా చల్లుకుంటే ఉదయపు ఉల్లాసం కలుగుతుంది... మరులుగొలిపే సువాసన, చల్లదనం గంటల తరబడి వుంటుంది. చెమటను పీల్చివేస్తుంది... చర్మం పొట్టురేగకుండా, పెట్లకుండా కాపాడుతుంది.. మీ అందాన్ని ఇనుమడింపజేసి, ఆకర్షణశక్తి న